
16 పేజీలు సంపుటి 1 సంచిక 3 (15వ సంవత్సరం ప్రచురణ) (పక్ష పత్రిక) మార్చి 1 '70 35 పైసలు



ఈవిడ జ్యోతిలక్ష్మి అంటే నమ్మరు కదూ! అవును నమ్మరు. జ్యోతిలక్ష్మి అయితే యీ పవిట ఏమిటి? యీ కప్పుకోవడం ఏమిటి? ఏమైనా చెప్పండి జ్యోతిలక్ష్మి కాదు అనే వాళ్ళని నమ్మించలేం. నిజంగా ప్రమాణ పూర్తిగా యీవిడ జ్యోతిలక్ష్మి. శ్రీ పద్మనాభం తన "కథానాయిక మొల్ల" లో ఆమెను యిలా చూపించారు. మనమేం చేస్తాం?

ఏం జరిగింది హీరో కృష్ణకు?

ఎ. ఎన్. ఆర్.కు ఎన్.టి.ఆర్...... పూలమాలలు

ఘాటు కావాలా?

"చక్కటి ధోరణిలో సమగ్రమైన వార్తలతో పరిశ్రమకు పరిపూర్ణ దర్పణంగా వుంటోంది కాగడా" అని ప్రశంసిస్తున్నారు పరిశ్రమలోని వారు. గత 2 సంచికలూ పరిశ్రమలో గొప్ప సద్వాతావరణాన్ని సృష్టించుకున్నాయి అనిపిస్తోంది. అటు పాఠకులు కూడా అసంఖ్యాకంగా అభినందనలు అందిస్తూనే వున్నారు. "ఇది బొమ్మల పత్రిక కాకపోయినా ఏ పత్రికా ప్రచురించని స్థాయిలో వార్తల్ని పిక్టోరియల్‌గా ప్రజంటు చేస్తున్నారు సెహబాష్" అంటున్నారు మరికొందరు. "ఘాటు చాలడం లేదు. తగ్గింది" అనీ. "చప్పగా వుంటోంది" అనీ అనేవాళ్లు కూడా ఒకమాదిరి సంఖ్యలో వున్నారు. సబ్జక్టు వుంటే "కాగడా" ఎంతైనా 'ఘాటు' యిస్తుంది. అంతేగాని ఘాటు కోసం పరుగులు పెట్టి ఏదో ఒకటి సృష్టించడానికి తాపత్రయ పడదు 'విషయం' వున్నప్పుడూ దొరికినప్పుడూ తన ప్రథమ స్థానాన్ని సమున్నతస్థానాన్ని నిలుపుకుంటుంది. ఎప్పుడైనా ఏ పత్రికలోనైనా సంచలన కారణమైన వార్తలూ విమర్శలూ వస్తే అవి ముందుగా 'కాగడా' లోనే వస్తాయి అని మరోసారి హామీనిస్తూ పాఠకుల అభిమానాన్ని మరింత ఆశిస్తూ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.

"నాటకరంగాన్ని వదిలిపెట్టకుండా వుంటే నటనంటే యిప్పుడున్న అభిప్రాయం మార్చుకుని వుండేవాడు శ్రీ నాగేశ్వరరావు"

—శ్రీ ఆచార్య ఆత్రేయ

"ఇంతింతై వటుడింతయై...."

అడుగుమోపే స్థలమిచ్చేసరికి అలా పెరిగిపోయాడు - వామనుడు. నాగేశ్వరరావుకు అడుగుమోపే అవకాశం ఎవరిస్తే ఏం? ఎలా పెరిగాడు, ఏం సాధించాడు అనేదే కథానాయకుడి కథ.

ఎలా పెరిగాడు?

జీరోలాంటి వేషంతో ప్రవేశించి హీరో దాకా పెరిగాడు.

ఏం సాధించేడు?

లక్షలు (వివరాలు ఇన్‌కమ్‌టాక్సు వాళ్ళకూ. ఆయనకూ తెలుసు) సంపాదించాడు. మద్రాసులో ఒక యిల్లు కొన్నాడు. అమ్మాడు మరొక యిల్లు కట్టాడు. అమ్మాడు. హైదరాబాదులో ఒక యిల్లు కొన్నాడు ఇంకొక యిల్లు కడుతున్నాడు. 'పౌడి' చేస్తాం. దంచేస్తాం అనే ఒక పరిశ్రమ-మరికొన్ని పరిశ్రమలూ పెట్టాడు. పిల్లల భవిష్యత్తుకు కావలసిన ఏర్పాట్లన్నీ చేశాడు. మంచి కార్లున్నాయి. కాబట్టి తిరుగుతాడేమో అనుకుంటే మంచి సంసారం వుండబట్టి తిరగటం లేదు. తానొట్టే చదువుకోలేదు కనుక "ఇతరులైనా చదువుకోనీ" అని గుడివాడలో తన పేరిట ఒక కాలేజీ పెడతామంటే "సరే" నని విరాళ మిచ్చాడు. రాబోయే రజతోత్సవ సందర్భంలో ఇలాంటివి చేస్తానంటున్నాడు. చేస్తాడు.

ఇదయ్యా కథ.

ఇదంతా మాకు తెలిసిందే కదయ్యా? అంటారు.

అవును.

మీకు తెలియనిది చెప్పమంటారా? చెప్తాను.

నాగేశ్వరరావు అందగాడు కాదు - దేశంలో కొందరమ్మాయిలు నా మీద విరుచుకుపడ్డా సరే - అన్నపూర్ణమ్మగారు నన్ను క్షమిస్తారు కనుక-అందగాడు కాడు.

నాగేశ్వరరావుకు మంచి కళ్ళు లేవు.

కంఠం అంతకన్నా లేదు.

ఒడ్డూ పొడుగూ విగ్రహం లేదు.

భాషా పాండిత్యం లేదు.

ఇంతెందుకు? నటుడికి కావలసిన లక్షణాలు అసలు లేవు.

అయినా—

హీరో అయ్యాడు. ఇప్పటికీ హీరోగా వున్నాడు. ఇంకా వుంటాడు.

ఇదయ్యా కథ.

ఇదీ మాకు తెలిసిందే కదయ్యా— అంటారు.

మీకేమిటి—నాగేశ్వరరావుకే తెలుసు. కనుక మీకూ ఆయనకూ తెలియందొకటి చెప్తాను.

నెల్లూరులో మాయలోకం విడుదలైంది. చూశాను. అందులో ఆ కుర్రాడి పేరు నాగేశ్వరరావు అని నాకు తెలియదు. కానీ. "ఈ కుర్రాడెవరో ఫర్వాలేదు. కంఠమూ బిగుసుకుపోవడమూ ఈ రెండూ సర్దుకుంటే పనికొస్తాడు" అని నేననుకున్నాను. పక్క నెవరితోనో అన్నాను కూడా. ఇప్పుడు పెద్దవాళ్ళయిన వాళ్ళందర్నీ గురించీ ఒకప్పుడిలా అనుకున్నామని చాలామంది చెప్పడం సహజం. నేను ఆ జాబితాలో చేరను. ఎందుకంటే, నేనప్పుడు నాటకాలలో వున్నాను. ప్రతిభను వెతకడం. గుర్తించడం నా వృత్తిగా వుండేది నేను పైన వుదహరించిన రెండు లోపాలు ఏ మాత్రం సర్దుకున్నాడో మీరే నిర్ణయించాలి. కాని నేననుకున్నట్టు మాత్రం పనికొచ్చాడు, పైకొచ్చాడు.

ఎలా పైకొచ్చాడయ్యా? అంటారు.

తన లోపాలు తనకు తెలుసు కనుక. తన తప్పులు తను తెలుసుకుంటాడు కనుక.

నాగేశ్వరరావంటే అదృష్టం కాదు. అంగబలం కాదు. అర్థబలం కాదు.

నాగేశ్వరరావంటే దీక్ష. కృషి. క్రమశిక్షణ.

నాగేశ్వరరావు నటుడిగా పుట్టలేదు. నటుడు కావాలనుకున్నాడు శరీరాన్ని. మనస్సునూ, అలవాట్లనూ, అభిరుచులనూ, ఆశలనూ. ఆకర్షణలనూ, అదుపులో పెట్టుకొని తన లక్ష్యానికి తగ్గట్టుగా మలచుకొని తీర్చిదిద్దుకున్నాడు.

దీనికంతా ఆనాటి సినిమా పరిశ్రమ వాతావరణం కూడా సహాయపడింది.

అంటే..........

తారాబల ప్రభావం ఇంత ప్రబలంగా లేని రోజులవి. దర్శకుడు. కెమెరామేన్, సౌండ్ రికార్డిస్ట్ మొదలగు సాంకేతిక నిపుణులే అప్పుడు తారలు. వాళ్ళల్లో చాలా మంది విద్య. సంస్కారం కలవారు. దక్షిణదేశ చలనచిత్ర పరిశ్రమ ఒక లక్ష్యంగా ఒక వుద్యమంగా స్వీకరించిన వాళ్ళు. అందువల్ల ప్రతిభను వెతకడం, తయారుచేయడం. పరిశ్రమకు బలం చేకూర్చడం వాళ్ళ కర్తవ్యంగా వుండేది. ఈ వాతావరణం అప్పుడుండబట్టే ఆ నాగేశ్వరరావు యీ నాగేశ్వరరావయ్యాడు అవన్నీ ఇప్పుడు శూన్యం కాబట్టే మరో నాగేశ్వరరావు రాలేకపోతున్నాడు.

నాగేశ్వరరావు ఇంకా హీరోగా చెలామణి కావడం మనకు ఇబ్బంది లేదు. కాని మరికొందరు నాగేశ్వరరావులు రాకపోవడం పరిశ్రమకు ఆరోగ్యం కాదు.

నాగేశ్వరరావు గొప్ప నటుడంటారు. కాదని నేనంటాను కారణం నాగేశ్వరరావును నటజీవితానికి పరిచయం చేసిన నాటక రంగాన్ని ఆయన వదలకుండా వుంటే ఇప్పటికి ఆయన నటన విగ్గుతేలేది అందుకు నిదర్శనం చాలామంది తమిళ నటులు నాగేశ్వరరావు ఇప్పటికి ఆరితేరింది సినిమా నటనలో మాత్రమే- అని నా అభిప్రాయం. నటనను గురించి ఆయనకుకొన్ని నిశ్చితాభిప్రాయాలున్నాయి. వాటితో నే నేకీభవించను అందువల్ల నాగేశ్వరరావుకు నష్టముండదు. కాని ఆయన మళ్ళా నాటక రంగానికి రావడం అంటూ తటస్థపడితే నటనను గురించి ఆయన నిశ్చితాభిప్రాయాలు మార్చుకొని నాతో ఏకీభవిస్తాడనీ అందువల్ల చాలా లాభం వుంటుందనీ నా ఆశ.

ఈ సోదంతా ఎందు కంటారేమో?

అభిమానముంది కనుక.

నన్నుగురించి నాగేశ్వరరావుని అడగండి? ఎన్ని చెబుతాడో?

అదీ అభిమానమే.

మీకు తెలియనిది ఇంకోటి చెబుతాను.

నేనింతవరకూ మానవమాత్రుడి మీద అందులో సినిమా నటుడి మీద వ్రాయటం ఇదే మొదటిసారి.

అందుకే పొగడాలంటే పొగరడ్డొస్తుంది. తెగడాలంటే సత్యం అడ్డొస్తుంది. అందుచేత నాగేశ్వరరావు కృషిని ఎన్నడూ కాదనను. గొంగళిపురుగు సీతాకోకచిలుక కావడానికి పడేశ్రమ పరిణామ అవస్థలూ పడ్డాడు నాగేశ్వరరావు. అందుకే ఇప్పుడు వచ్చిన. ఇక రాబోయే నటులకూ, హీరోలకూ ఆదర్శంగా వుంటాడు.

నాగేశ్వరరావు అందుకున్న శిఖరాలను చూచి అర్రులు చాచేవాళ్ళే కానీ చేసిన కృషినీ, పడ్డ శ్రమనూ. బయలుదేరే ముందు చేరుకోవాలనుకున్న లక్ష్యాన్ని గుర్తించి అనుసరించేవాళ్ళు ఒక్కరూ లేరు

నాగేశ్వరరావు సినిమా పరిశ్రమకు డబ్బు సంపాదించాలని రాలేదు. ఇప్పటికీ ఆయన డబ్బును సంపాదిస్తున్నా డబ్బు ఆయన్ను సంపాదించలేదు వ్యక్తిగా ఆయనకు జీవితంలో సంతృప్తి ఏర్పడింది. నటుడిగా ఆయనకింకా అసంతృప్తి వుందని నాకు తెలుసు. ఆ అసంతృప్తిని వెతుకుతూనే ఇంకా వేషాలు వేస్తున్నాడు. అది దొరికేవరకూ హీరోగానే వుంటాడు. దొరికిననాడు నిజంగా హీరో అవుతాడు.

నాగేశ్వరరావు మంచివాడంటారు. "అంత మంచివాడు కాడు కాస్త చెడ్డవాడు కూడా" అంటాను సినిమా పరిశ్రమలో అందరూ అనుసరించలేని నీతులూ, నియమాలూ కొన్ని వున్నాయి ఆయనకు. అవి అందరూ అనుసరించాలని ఆయన పట్టుదల. అనుసరించలేనివాళ్ళకు చెడ్డవాడవుతూంటాడు.

"నాపేరు నాగేశ్వరరావు. నేను నాగుపాము లాంటివాణ్ని" అని ఒకప్పుడన్నాడట నిజమే ఆయన పగపడతాడు. కాని విషం కక్కడు.

"నాగేశ్వరరావు నిలకడలేని మనిషి. అభిప్రాయాలు మార్చుకుంటూంటాడు." అవును —ఆ మార్చుకునేవి "దురభిప్రాయాలే."

నాగేశ్వరరావు ఇంత పైకి రావటానికి ఒక కులవ్యవస్థ, ఒక నిర్మాణ సంస్థ, ఒక పంపిణీ కంపెనీ వెనక వున్నాయని కొందరంటారు. నేనది సుతరామూ నమ్మను. ఒప్పుకోను.

ఆ నమ్మకంతో అలాంటి ఏర్పాట్లు చేసుకోడానికి ఈ తరంవాళ్లు ఎవరైనా ప్రయత్నిస్తే తప్పుదారిన వెళుతున్నారని, అభివృద్ధికన్నా. అధోగతి పాలవుతున్నారని హెచ్చరిస్తున్నాను నాగేశ్వరరావు సినీరంగంలో అడుగు పెట్టినప్పుడు అలాంటి వేమీలేవు. నిజం చెప్పాల్సివస్తే ఆయన్ను ఆధారం చేసుకొని అవన్నీ బలం చేకూర్చుకున్నాయంటే తప్పు లేదేమో. ఆయనకు సినిమా రంగంలో మొదట రంగు పూసింది కులంకాదు. ఆయన్ను ప్రప్రథమంగా క్లిష్టమైన ఉదాత్త

(తరువాయి ఆఖరు పేజీలో)

నిష్ఠురవ్వాలు

ఏం జరిగింది హీరో కృష్ణకు?

అలాగే విజయనిర్మలకు కూడా?

యీ మధ్య ఆ యిద్దరూ నటించిన చిత్రాలు ప్రజలు చూడమంటున్నారట. చూడ్డం లేదట. థియేటర్లలో వాళ్ల కని పించగానే గోలట.

మా నాన్న నిర్దోషి వీళ్ళ కారణంగానే ఫెయిల్ అయిందట. మళ్ళీ పెళ్ళి మా కవసరం అన్నారట. ఇంకేదొచ్చినా అంతే అంటున్నారట.

మద్రాసులో కూడా పెద్ద కామోషన్ బయలుదేరింది. ఎలా? అంటూ దిక్కులు చూస్తున్నారు కొంతమంది నిర్మాతలు? తన చిత్రమేమైపోతుందో అని భయపడి పోతున్నాడు అంటున్నాడు ఆ నిర్మాత గురించి మరొక నిర్మాత.

అయిపోయింది కృష్ణ అదృష్టం-మరో వ్యాఖ్య! చూశ్కేక ప్రజలకి విరక్తి పుట్టేసింది. అసలే పెళ్ళితో ప్రిజుడిస్ అయి వున్నారు. అని మరో వ్యాఖ్య. వరసగా ఏ చిత్రంలో చూసినా యీ యిద్దరే వుంటే ఎవరు మాత్రం చూడగలరు? బోరు కొట్టెయ్యదూ?—ఒక తీర్పు!

ఈ భీభత్సంవల్లే మార్చి 6 న అను కున్న చిన్ని బ్రదర్స్ వారి అమ్మకోసం పూర్తి అయి కూడా వాయిదా పడిపోయిం దనీ ససేమి యిప్పుడు వెయ్యం అంటూ డిస్ట్రిబ్యూటర్స్ మొరాయించారనీ ఇంకో వార్త!

మొత్తం మీద ఎక్కడ చూసినా ఎవరి నోటంట విన్నా యీ మధ్య కృష్ణ చిత్రాలని గురించీ కృష్ణా విజయనిర్మలల్ని గురించే. కొంతమంది ఆనందంగా చెప్పుకుంటుంటే కొంతమంది భీభత్సం సృష్టిస్తున్నారు "ఇంకా కృష్ణ విజయనిర్మలలు కలిసి నటిస్తున్నవి పాపం—దజను పున్నవి. వాళ్ళందరి గతీ ఏమిటో?" అని కొంతమంది సంతృప్తితో బాధ పడిపోతున్నారు. "మరి అతగాడే (కృష్ణ) సొంతంగా రెండు తీస్తున్నాడు. వాటి సంగతి?" అని ఒక పెద్దమనిషి క్యూరి యాసిటీ!

పాండీ బజార్లో నిలబడితే "విజయ నగరంలో తెర చింపేశారట?" అంటే- "అదేమో నాకు తెలియదుగాని విశాఖ పట్నంలో చింపేశారు. పొద్దున్నే నా ఫ్రెండ్ వచ్చాడు?" అంటూ ఒక జవాబు- యిలా వినిపిస్తూనే వున్నాయి కధలో నిజాలో.

కృష్ణ అబద్ధమాడడు. కోపీ నిజానిజా లేమిటో అతణ్ణే అడిగి తెలుసుకుందాం అంటే ఆ హీరో ఇంటి దగ్గర దొరకడమే కరువైపోయింది పత్రికల వాళ్ళకి. ప్రొద్దున్న మాటింగు — మధ్యాహ్నం మాటింగు—రాత్రి మాటింగ్. ఎలా భరిస్తున్నాడో—ఎలా బ్రతుకుతున్నాడో? అసలే గొడవలు వార్తలూ అన్నీ ఆ యిద్దరికి తెలుసో తెలియదో పాపం— యింత అభిమానం సర్వత్రా తమమీద వ్యాపించిపోయిందని వాళ్ళకి తెలిసి వుంటే ఎంత సంబరపడతారో!

ప్రయత్నించినా కృష్ణ దొరక్కపోవడం జరిగిం తర్వాతే అనుమానాలన్నీ విన్నవాటితో కలిపి విన్నవించుకోవలసి వచ్చేసింది యిలా.

అసలు జనం ఎందుకు తెరలు చింపేస్తున్నారు. అంత చండాలంగా నటించేస్తున్నారా ఆ యిద్దరూ? (యీ మధ్య వారి చిత్రాలు అంతగా మద్రాసు పత్రికల వాళ్ళకి చూపించడం లేదు) ఇంతకు ముందు చేసిన చిత్రాలన్నిటిలోనూ ఎంతో బాగా చేశారు కనుకనే అప్పట్లో చింపెయ్య లేదా తెరలు? నటీ నటులు బాగా చెయ్యక పోతే చిత్రాలు బాగుండకపోతే తెరలు చింపేసేంత విజ్ఞాన స్థాయికి వచ్చారా ప్రేక్షకులు? ఆశ్చర్యం!!

మా నాన్న నిర్దోషి, మళ్ళీ పెళ్ళి చిత్రాలతోనే ప్రజలు ఆకాంబినేషన్ గురించి బోరెత్తిపోయారా? లేక అంతకు ముందొచ్చిన చిత్రాలకే బోరెత్తిపోయారా? అప్పుడూ ఫెయిలయిన చిత్రాలున్నాయి- సక్సెస్ అయిన చిత్రాలూ వున్నాయి కదా? ఇప్పుడే యింతలో యింత కొంప మునిగిపోయిన మార్పూ చిరాకూ ఎందుకు వచ్చేసినట్టు ప్రేక్షకులకు? ఏమో చెప్పలేం-

మళ్ళీపెళ్ళి చిత్రంలో భారతనారికి చెందిన నీతులు కొన్ని విజయనిర్మల నోటి ద్వారా వినబడ్డం ప్రజల సహం దనం లేదనీ అదే యీ "అరాజకానికి" కారణమైపోయిందనీ పెళ్ళిళ్ళు అయి కూడా వున్న వాళ్ళని ఒదిలేసి మళ్ళీ పెళ్ళి చేసుకొన్న యీ అద్దిస్తుల మంచి అలాటి నీతులు యింక జనం వినలేరనీ కృష్ణ చిత్రాల నిర్మాతల అభిమానుల వ్యాఖ్య వరపరలు.

వాళ్ళు మళ్ళీ పెళ్ళి చేసుకోవడం గురించి ప్రజల కున్నట్టుండి యిప్పుడే యింత ఆగ్రహం ఎందుకు వచ్చిందో? వాళ్ళ పెళ్ళి అయాక సుమారు 7, 8 చిత్రాలు విడుదల కావడం అందులో కనీసం నాలుగైదైనా బాగా డబ్బు చేసుకోవడం ఆ విధంగా ప్రజల్ని త్రికరణ శుద్ధిగా నమ్మేసి మరో దఫాలు మంచి నిర్మాతలు వాళ్ళని బుక్ చేసేయ్యడం యిన్ని జరిగి పోయాక వున్నట్టుండి యిలా దగా చెయ్యడం దెబ్బతీసెయ్యడం ధర్మమేనా ఎవరికైనా? "మా పెళ్ళిపట్ల కొంతమంది యీర్ష్యపడడం తప్పితే ప్రజలెవరూ ద్వేషించ లేదని పాపం కృష్ణ విజయనిర్మలా కూడా అంతఃకరణశుద్ధిగా నమ్మేవారే. ఇప్పుడు కొత్తగా ప్రజలకి ఏం అపరాధం చేశామని వారు బాధపడిపోతే ఆ తప్పెవరిది? యింకగా వుంది వింటుంటే!

అసలు మా నాన్న నిర్దోషి మళ్ళీపెళ్ళి ఫెయిల్ అయితే అందుకు యీ యిద్దరు నటీనటుల మీదా ప్రజల కేర్పడ్డ విద్వేషమే కారణమా? లేక చిత్రాల్లో లోపమా? కథల్లో లోపమా? చిత్రీకరణలో లోపమా? ఆ చిత్రాలు బాగుండి వీరి కారణంగానే దెబ్బ తిన్నాయా? ఎన్నాళ్ళక్రితమో జరిగి ఆ తర్వాత ఎన్ని చిత్రాలో వచ్చాక కొత్తగా వారిమీద పెళ్ళి చేసుకున్నందుకు ప్రిజుడిస్ ఏర్పడ్డమూ నిజమేనా? నిజ నిర్మల భారతనారి గురించి నీతులు (తెరపై-అందునా కథల్లో) చెప్పకూడదా? అదే నిజమైతే తెర వెనుక లక్ష వెధవ పన్లు చేస్తూ తెరమీద పురాణ పతివ్రతలుగా కనిపించే అనేకమంది పత్రికల కెక్కిన తారల మాటేమిటి?

ప్రజల్లో నిజంగా అంత నైతిక విలువల మీద మోజేర్పడితే అది మునావహమే గాని అది సర్వత్రా అందరి విషయాల్లో నూ ఏర్పడితే ఎంత బాగుంటుంది?

ఈ విషయాల్లో వాస్తవాన్ని గురించి తమ-తమ అభిప్రాయాల గురించీ పాఠకుల నుంచి సమాధానాన్ని ఆశిస్తున్నాం.

పాఠకులు 2 పాపులావులు మించకుండా తమ భావాల్ని వాస్తవ పరిస్థితిని చిత్రించ గలరని ఆశ—

ఇదంతా చదివి కాగడా శర్మ కృష్ణతో విజయనిర్మలతో ఋత్తుకనుకునే వాళ్ళుంది అలాంటి వ్రాతలు వ్రాస్తే వాళ్ళకో నమస్కారం! కావలసింది నిజం మాత్రమే.

—ఎడిటర్.

ఏం జరిగింది కృష్ణకు?
ఏం చెబుతారు పాఠకులు?

పేడ ముద్దలు : వాటి పుట్టుపూర్వోత్తరాలు!

"ఎరువుల పరిశ్రమలకూ మాకూ అవినాభావ సంబంధముంది. ఎలనంటే మా ముఖాన పేడగొట్టి ఎరువు వేసి పెంచుతున్నారు కనుక" పై మాటలు ప్రముఖ చలనచిత్ర నటుడు శివాజీగణేశన్ ఒకప్పుడొక ఎరువుల ఫాక్టరీని ప్రారంభిస్తూ పలికారు. ఈ పేడకొట్టడమనేది తమిళ దేశం నుంచి మన ఆంధ్రాకు వచ్చినదని దానిసలన తేలుతున్నది. తరుణనాడు నుండి ఆంధ్రాకు ఈ జబ్బును తీసుకొచ్చిన వారెవరు? ఎలా వచ్చిందీ విపరీత రోగం?

రెండేళ్ల క్రితం "ఫిలిం డైజెస్ట్" అనే పత్రికలో తొలిసారిగా ఈ పేడ ముద్దలను గూర్చి పడివది. అప్పటి 'రహస్యం' చిత్రం వాల్‌పోష్టర్లపై పేడముద్దల వర్షం హైదరాబాదు పట్టణంలో కురిసినట్లా పత్రిక ప్రకటించింది. ఈ పేడముద్దలనేవి కొందరు ప్రముఖులు వెనుకవుండి చేయిస్తున్నచర్య యని ఆ పత్రిక ప్రకటిస్తూ ఇరువురు వ్యక్తులు బక్కెట్లతో పేడ పట్టుకొని అర్థరాత్రి వాల్‌పోష్టర్లపై వేస్తూ వుండగా కొందరు చూసి పట్టుకొనపోగా వారు పరిగెత్తు కెళ్ళిపోయినట్లు ఆ పత్రిక వెల్లడించింది. రహస్యం ముందు చిత్రాలైన గృహలక్ష్మి. వసంతసేన తదితర చిత్రాలపై కూడా పేడముద్దలు జంట నగరాలలో అగుపించాయి. ఇవి క్రమేపీ పూలరంగడు చిత్రంతోపాటు ఆంధ్రా అంతటా విస్తరలయ్యేనాయి.

ఇదంతా ఎందుకు వ్రాస్తున్నానంటే అప్పటి కసలు అభిమాన సంఘాలు వెలియలేదు. వెలసినా అప్పటప్పటేగాని ఆంధ్రా అంతటా లేవు. మరి పేడ ముద్దలు అభిమాన సంఘాల చర్య ఎలా అవుతుంది. ఇంకొంచెం మనం ఆలోచిస్తే పేడముద్దలు రాకమునుపు మన ఆంధ్రదేశంలో సిగరెట్ల పెట్టె లోపల వుండే తగరాన్ని చించి గుండ్రంగా చుట్టి మధ్యలో కొంచెం వత్తితే గంధపు గిన్నె ఆకారంలోకి అది వస్తుంది. ఒకవైపు ఖాళీలో కాగితాన్ని నమిలి దాంట్లో పెట్టి వాల్‌పోష్టర్లపై ఎలిమెంటరీ పాఠశాల పిల్లలు విసురుతుండేవాళ్లు. అవి పోష్టర్లకు తగిలి అలాగే వుంటూ వుండేవి. రెండు మూడు రోజులాగి అవి వూడిపోయేవి. ఇవి విసరే పిల్లలు ఎలాంటి వర్గ విచక్షణా లేకుండా అన్ని పోష్టర్లపై వేసేవారు.

నాగేశ్వరరావు, రామారావుల వర్గ పోరాటము పిల్లలవరకూ ప్రాకడంతో ఆ తగరపు ముక్కలు కూడా వర్గ పోరాటానికి ఆయుధాలైనాయి. ఈ విధంగా ఆంధ్రదేశముండగా కొన్ని స్వార్థశక్తులు, నేడు ఫిలిం పరిశ్రమలో వున్నతంగా చలామణి అయ్యేవారు డబ్బాశ చూపించి పేడముద్దల కార్యక్రమానికి అంకురార్పణ చేసారు. అప్పటివరకు వున్న తగరపు కాగితమల్లాపోయి పేడముద్దల యుద్ధం ప్రారంభమైంది. కొందరు బడా మనుషుల దగ్గరనుంచి పసిపిల్లలకు మారిన ఈ కార్యక్రమాన్ని అభిమాన సంఘాలకు అంటుగట్టడం జరిగింది.

ఎక్కడో ఒక అభిమాన సంఘములలోని ఎవరో ఒక వ్యక్తి పేడముద్ద వేసినంత మాత్రాన దానిని అన్ని అభిమాన సంఘాలపై రుద్దడం అవివేకమే. అభిమాన సంఘాలు పేడముద్దలు వేసే వారిని తమ సంస్థలోనించి బహిష్కరిస్తానికి సిద్ధంగానే వున్నాయి. పోతే అసలు పేడముద్దలేసే మనిషి అభిమాన సంఘాలలో వుంటేనే గదా బహిష్కరించేది? ఆరోపణలు చేసేవారెవరైనా సరే ఈ అభిమాన సంఘంలో ఫలానా వ్యక్తి పేడముద్ద లేసాడని తెలియజేయండి. వారిని అభిమాన సంఘంలో నుంచి బహిష్కరించకపోతే అప్పుడడగండి. పేడముద్దలతో ప్రమేయం లేని అభిమాన సంఘాలపై ఆరోపణలు చేయవద్దని విజ్ఞత యెరిగిన విమర్శకులకు విజ్ఞప్తి చేయుచున్నాము.

జన్యావుల గాంధీరావు

అన్నపూర్ణా ఆర్ట్స్ అసోసియేషన్ (ఆర్గనైజరు)

రివ్యూ

ఆంధ్ర సాహితీ పిపాసుల అశేషాభిమానాన్ని పొందిన రామాయణ రచయిత్రి "మొల్ల" జీవితాన్ని తెర కెక్కించాలనుకున్న శ్రీ పద్మనాభాన్ని ఆయన కుతూహలాన్నీ ప్రశంసించక తప్పదు. శ్రీ ఇంటూరి వేంకటేశ్వరరావు గారి నవలలో లేని అనేక ఘట్టాలూ పాత్రలూ కల్పన ఎన్నోఎంతో వున్నాయ్ యిందులో. కథను రసదృష్టికి తేవడానికే యీ మార్పులూ చేర్పులూ అన్నీ చేసి వుంటారు నిర్మాతలు. కాని మొల్ల పాత్ర చారిత్రాత్మకమైన పాత్ర గనుకా సహృదయులైన ప్రజలు చారిత్ర్యక సత్యాలను కొంతైనా ఆశిస్తారు గనుకా కొంతైనా చరిత్రకాధారాలతో యీ కథను పద్మనాభం అల్లుకుని వుండవలసింది. అప్పుడు పరిశీలకుల హృదయాలు కూడా కొంతైనా పరశించి వుండేవి. మొదటి విషయం మొల్ల శ్రీ కృష్ణదేవరాయలకు సమకాలికురాలు కాదు. తెనాలి రామలింగడు గురించీ మొల్లను గురించీ నవ్వుకుందుకు చెప్పబడే కథలు కల్పనలు తప్పితే చారిత్ర్యక సత్యాలు కావు. చరిత్ర పరిశోధకులెవరూ యీ విషయాల్ని ఆమోదించలేదు. కావాలంటే మొల్ల పుట్టి పెరిగి రామాయణాన్ని రచించిన కాలనిర్ణయం చెయ్యడం (ఇంచు మించుగానైనా) పెద్ద కష్టమేమీ కాదు. ఆనాటి దేశకాల పరిస్థితుల్ని తీసుకుంటే (వాస్తవికంగా) యింతకంటే రసవత్ ఘట్టాలే చొప్పించుకోవచ్చునేమో కూడా.

ఈ కథానాయక మొల్లలో విశ్రాంతి వరకూ జరిగిన కథ చూస్తే దాదాపు శ్రీ బి. ఆర్. నాయుడు నిర్మించిన 'భక్త శబరి' పూర్వార్ధం గుర్తుకు వస్తుంది. విశ్రాంతివరకూ మొల్ల అల్లరి చిల్లరిపిల్ల. ఆత్మాభిమానంతో బాటు విజాయితీ మీద నమ్మకం గల పిల్ల. ఆ తర్వాత ఆమె రామాయణ రచయిత్రి కావడానికి చూపించిన కారణాలూ ఘట్టాలూ బలవత్తరంగా లేవు. బలవంతంగానే వున్నాయి. ఒక దేవదాసి నమ్మకాలను చూసి ఆమె ఉపదేశాలను విని మొల్ల భగవంతుణ్ణి పెళ్లాడడానికి నిర్ణయించుకోవడం ఒప్పుకోవచ్చునేమోగాని ఆ ఘట్టాల్లో మాత్రం మనం ఒప్పుకోదగినంత పటుత్వం కనబడుట లేదు. పోతె మొల్ల గ్రామానికి చెందిన అగ్రజాతివారి అకృత్యాలూ దమననీతీ మొల్లను ఆధ్యాత్మికవాదిగా తీర్చిదిద్దాయని చెప్పడానికి కూడా ఆ ఘట్టాలు అంతగా ఉపకరించ లేదు. క్రూడ్‌గా వున్నాయే తప్ప మొల్ల మీద సద్భావాన్ని సానుభూతినీ రగిలించలేదు అంతగా. చిత్రం చూస్తుంటే ప్రేక్షకులకు హరనాథ్ వచ్చిన తర్వాతనే "కిక్" ప్రారంభమవుతుంది. అందంగా అన్ని విధాలా బాగున్నాడు కొండవాడుగా మహావిష్ణువుగా. దశావతారాలు మరికొంచెం ఉత్తేజకరంగా చిత్రించి వుండవలసింది. మంచి కంఠం మంచి విగ్రహం మంచి నటనా వున్న హరనాథ్ యీ చిత్రంలో యీ చిన్న పాత్రతో ఎంతో సానుభూతి అభిమానం సంపాదించుకుంటాడు ప్రజల్లో. అయ్యో! ఇంత అందగాడు యింత చక్కనివాడు బుద్ధిగా వుండి బాగుంటే ఎంత బాగుంటుంది అని మమతతో పలవరిస్తారు అభిమానులు. అదే భావం మొల్లకి కూడా కలిగుండవచ్చు—'నిన్నే చేసుకుంటాన'ంది. పుస్తీ కట్టించుకుంది. భగవత్ కటాక్షంలో వచ్చిన కవితా సంపదతో తిరిగి గ్రామం చేరేసరికి ఆమెకు తెనాలి రామలింగడి 'టెస్టులు' ఎదురౌతాయి. పద్యాలు బాగుండడం వల్లా సుశీల బాగా పాడింది గనుకా రామలింగడు ఆమెను రామాయణం వ్రాయడానికి ప్రోత్సహిస్తాడు. ఆమె విరోధుల్ని హెచ్చరిస్తాడు. మొల్ల పూర్తిచేసిన రామాయణం వినడానికి రామలింగడి వార్త ద్వారా శ్రీ కృష్ణ దేవరాయలు స్వయంగా గోపవరానికి విచ్చేస్తారు. ఈ లోగా ఆంజనేయులు మొల్లను దెబ్బ తీద్దామనుకున్న విరోధులకు బుద్ధి చెబుతాడు. శ్రీ కృష్ణదేవరాయలు మొల్లను ప్రశంసిస్తాడు. మొల్ల చిన్న దీపంగా మారి గర్భ్లో దేవుళ్లో ఐక్యమవుతుంది. ఇదీ కథ.

శ్రీ సత్యనారాయణ శ్రీ కృష్ణదేవ రాయలుగా ఎంతో బాగుంటారు బాగా తయారు చేస్తే. కాని తెనాలి రామకృష్ణలో రాయలుగా శ్రీ రామారావును ఆ గెటప్‌ను చూసిన తర్వాత యీ రాయల్ని రాయలుగా ఒప్పుకోలేం మనం. అది సత్యనారాయణ లోపం గాదు. తీర్చి దిద్దడంలో లోపం. పాత్రౌచిత్యంలో లోపం. శ్రీ కృష్ణదేవ రాయలు అని సరిపెట్టుకోవాలి మనం. అలా వుంది!

పోతే మొల్లగా వాణిశ్రీ బాగా నటించిందిగాని ముఖంలో డివోషన్‌కు చెందిన స్పిరిట్‌గాని తేజస్సుగాని ఉట్టిపడలేదు. 'వాణిశ్రీని' అన్నట్టుగానే కనిపించింది. తొలి భాగాల్లో కంటె కవయిత్రి అయి ఆధ్యాత్మికవాది అయి రామాయణం వ్రాస్తున్న ఘట్టాల్లోనే గ్లామరుగా వుంది! రామలింగడు హాస్యరసమయమైనపాత్ర. దాన్ని పద్మనాభం ధరించారు. రెండు విధాలా కూడా కుంభపోతగా ఆశిస్తాం - యీ చిత్రంలో హాస్యాన్ని. కాని అంతగా కనబడలేదు పెద్దగా నవ్వించలేదు. ఇంతకంటె రసవత్ ఘట్టాల్ని సరసవచో సందర్భాల్నీ పద్మనాభం చొప్పించుకోవాల్సి వుండవలసింది తాను వికటకవి అయినా, అనిపించుకున్నా. మొల్లను ఆధ్యాత్మిక వాదిగా మహత్తమైన రామాయణ రచయిత్రిగా తీర్చిదిద్దడంలో ఆయన పాత్రను మరింత మంచి వుండవలసింది.



నాగేశ్వర్రావుకు రామారావు సంఘాల పూలమాలలు

బెంగుళూరు తిరుపతి సన్మాన సభలలో విచిత్ర సంఘటనలు! విశేషాలు!

"విభిన్న పాత్రల వివిధ స్వభావాల వెండితెరపై ప్రకటించి అనిర్వచనీయమయిన అనుభూతులతో ప్రేక్షక లోకాన్ని తనిపి మరవలేని మరపురాని మధురమయిన భావనావీచుల తేలించిన" శ్రీ అక్కినేనికి సన్మానపత్రం సమర్పిస్తూ అభిమాన సంఘాల మీద తమకు కలిగిన విరసనకు సూచనగా "అభిమాన సంఘాల కుత్సిత నీలిమేఘాల తొలగించే ప్రభాకరులు మీరు" అంటూ ప్రశంసించారు విద్యాధికులూ విజ్ఞులూ అయిన తిరుపతి Lions Club వారు.

విజ్ఞతా దృష్టితో విశాల దృక్పథంతో చిత్రాలను చూసి కళాకారుల్ని గుర్తించి గౌరవించ గలిగిన యింటలక్చువల్స్ దృష్టిలో అభిమాన సంఘాలంటూ బయలుదేరిన సంఘాల మీద ఏ అభిప్రాయం ఏర్పడినదీ పై నిదర్శనం నిరూపిస్తుంది. సాధారణంగా సన్మాన పత్రాలలో యిలాటి వాక్యాలు చేర్చడం అరుదు. అయినా పైవాక్యం చేర్చబడిందంటే ఆ విరసన ఎంతగా ఏర్పడిందో ఏర్పడుతోందో వూహించుకోవచ్చు అభిమాన సంఘాలకు యీటీవల శ్రీ నాగేశ్వర్రావు యిస్తున్న సలహాలూ హెచ్చరికలూ విద్యాధికుల దృష్టిలో ఎంతటి సద్భావాన్ని సాధించుకున్నాయో చెప్పడానికి కూడా పై ప్రశంసే నిదర్శనం. శ్రీ నాగేశ్వర్రావు ఘటనాఘటన సమర్థుడు. సమయానికీ వాతావరణానికీ అనుకూలంగా తనను తను మలచుకోవడంలో ఘనుడు. పరిస్థితులకు తను బానిస కాకుండా పరిస్థితులనే తనకు అనుకూలం చేసుకుంటున్నాడు అనిపిస్తుంది యీటీవలి ఆయన విమర్శలు వింటుంటే.

"అభిమాన సంఘాలను ఒకరు ప్రోత్సహిస్తూ మరొకరు నిరసించి దూరం చేసుకుంటూ పోతే అది రెండో వ్యక్తికి నష్టమే కదా? అని సత్ఫలహాయే అయినా మనం యివ్వకూడనిదేమో?" అంటూ సన్మానానంతరం ఒక విమర్శకుడు రైజ్ చేసిన పాయింటుకు ఒక ప్రొఫెసరు సమాధానమిస్తూ యిలా అన్నారు. "మంచి శాశ్వతం. చెడు అశాశ్వతం. చెడును పెంపొందించి తద్వారా కొంత కాలం కొందరు లబ్ధి పొందవచ్చునే గాని లాంగ్ స్టాండింగ్‌లో అది పెంచిన వాళ్ళనే దెబ్బ తీసేస్తుంది. మంచి చెడ్డలను సదా లోకం గమనిస్తూనే వుంటుంది. కళ్లు మూసుకుని కూర్చోదు" అన్నారు. "నా అభిమానులు నా అభిమానులు" అంటూ ఒక సైన్యాన్ని తయారు చేసుకుని తద్వారా ఎవరినైనా దెబ్బ తియ్యగలను అనుకునే అజ్ఞానులైన కళాకారులకు యీ ప్రొఫెసరు జవాబు చాలా మంచిది" అన్నారు విన్నవారు.

పద్మశ్రీ అక్కినేని నాగేశ్వర్రావు తిరుపతి శ్రీ వేంకటేశ్వరా యూనివర్సిటీకి 25000 విరాళం యిచ్చిన సందర్భంగా 21-2-70న జరిగిన ప్రత్యేక సత్కార సభ సందర్భంగా Lions Club వారు ఒక సన్మానం ఏర్పాటుచేసి పైన పేర్కొనబడ్డ సన్మాన పత్రాన్ని సమర్పించారు.

అదే రోజు మధ్యాహ్నం తిరుపతి మునిసిపాలిటీ శ్రీ నాగేశ్వర్రావుకు పౌర సన్మానం జరిపింది. "గత ఎనిమిదేళ్ళుగా సినిమా కళాకారులకు పౌరసన్మానం జరపడం జరగలేదు. ఇదే ప్రథమం" అన్నారు ఒక మునిసిపల్ సభ్యుడు. "ఇది నాతోనే ప్రారంభం కావడం నాకెంతో సంతోషం. ప్రతిదీ ముందు నాతోనే ప్రారంభమౌతోందని విన్నప్పుడల్లా నాకెంతో ఆనందంగా వుంటుంది. సినిమా వాళ్లు అంటరాని వాళ్లు కారు. ఒకప్పుడాభావం వుండేది. క్రమంగా అది అంతరించి యిప్పుడు సినిమా వాళ్ల సన్మానాలకు పాత్రులౌతున్నారు "సినిమా కళాకారుడు సన్మానార్హుడు" అని మొదట లోకానికి చాటబడింది కూడా నా వల్లనేనేమో! అప్పట్లో నాకు సన్మానాల పిచ్చి అని హేళన చేసేవారు కొంతమంది. సంఘంలో సినిమా కళాకారుకుండే ఆ అగౌరవాన్ని తొలగించడానికే నేను ఆ "పిచ్చి" కి పాల్పడ్డాను. తర్వాత చాలా మందికి జరిగాయి. చాలామంది జరిపించుకుంటున్నారు! తిరుపతి మునిసిపాలిటీ పౌర సన్మానం మొదట నాకే దక్కిందన్న సంతోషం కంటే నా తర్వాత యింకా కొందరికి లభిస్తుందన్న సంతోషమే నాకెక్కువగా వుంది!" అన్నారు శ్రీ నాగేశ్వర్రావు తన సమాధానంలో.

మునిసిపాలిటీవారు సమర్పించిన సన్మానపత్రంలో స్థానిక బాలికోన్నత పాఠశాలకు కొంత విరాళాన్ని ఆశిస్తూ ఆ ఉన్నత పాఠశాలకు "శ్రీ అక్కినేని బాలికోన్నత పాఠశాల" అని నామకరణం వుంచాలనుకుంటున్నామని ప్రకటించిన సంకల్పానికి జవాబిస్తూ శ్రీ నాగేశ్వర్రావు "పాఠశాలకు నా పేరు పెట్టవద్దు నేను విరాళం యివ్వలేను. ఇప్పటికే నా సంపాదనలో 1/3 విద్యాలయాలకు సమర్పించాను. తక్కింది నా బిడ్డలకు అవసరం. క్రమంగా ఎప్పుడయినా ఆలోచిస్తాను. వీలైన రోజున కొంత చేస్తాను" అంటూ "ప్రజల దగ్గర బాగా పన్నులు వసూలు చేసే మునిసిపాలిటీలు కూడా యిలా విరాళాలను వ్యక్తులనుంచి ఆశించడం బాగుండలేదన్నారు." పైగా మునిసిపాలిటీలకు వచ్చే 90% ఆదాయం సినిమా పరిశ్రమనుంచే (థియేటర్ల వసూళ్ళనుంచి) వస్తోందనీ అంత మొత్తం యిస్తున్న పరిశ్రమ వ్యక్తుల్నించి యింకా ఆశించడం మంచిది కాదనీ అన్నారు. "మునిసిపాలిటీకి ప్రజలు యిచ్చే పన్నులు సక్రమంగా యిస్తుంటే మునిసిపాలిటీలు యీ పరిస్థితులకు దిగజారవలసిన పనుండదేమోనంటూ ప్రజలు సక్రమంగా పన్నులు చెల్లిస్తూ వుండాలి!" అన్నారు. జనం చప్పట్లు కొట్టారు!

పౌర సన్మానం తర్వాత యూనివర్సిటీ వారి విందూ ఆ తర్వాత స్టేడియం గ్రౌండ్స్‌లో సుమారు పాతికవేలమందితో కూడిన బహిరంగ సభ జరిగాయి. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ అధ్యక్షత వహించారు. యూనివర్సిటీ వారు సమర్పించిన సన్మాన పత్రానికీ జరిపిన ఘన సన్మానానికీ సమాధానం చెబుతూ దాదాపు గంటసేపు సభను ఆనందంలో ముంచెత్తారు శ్రీ నాగేశ్వరరావు.

"నలభై ఆరు ఏళ్లు వచ్చాయి. ఇంకా అబ్బాయి వేషాలు వేసి అమ్మాయిలతో లాలో పడడం ఏమిటి అని నాకనిపిస్తుంది. కాని వయస్సు పెరిగిన కొద్దీ నన్ను అందరూ మరీ కుర్రాడినై పోతున్నావే అంటున్నారు. 1964 లో విరమిద్దాం అనుకున్నాను. కాని ఆ అవకాశం ఏర్పడలేదు సరిగదా మరీ మరీ ఏర్పడకుండాపోతోంది. ఏనాడు ప్రజలు నన్ను ఒద్దనుకుంటారో ఆ నాటికి కొన్నాళ్ళు ముందుగానే గ్రహించి తప్పుకుంటాను అని హామీ యిస్తున్నాను. అంతవరకూ తప్పుకునేది లేదు సరిగదా చాలామంది విరమించేంతవరకూ విరమించవలసిన అగత్యంరాదని నమ్మకం పెరుగుతోంది" అంటుంటే హర్షధ్వానాలు మిన్నుముట్టాయి. యూనివర్సిటీలకు విరాళాలు యివ్వడం మీద తనకున్న నమ్మకాన్ని ఆశయాన్ని వివరిస్తూ నాకు అందనిది నా ద్వారా మరొకరికైనా అందితే అదే నాకు చాలు అన్న సంకల్పంతో యిస్తున్నాను అన్నారు. రాత్రి Lions club వారి డిన్నరుతో తిరుపతి ప్రోగ్రాం ముగిసింది.

"మనకూ ఎంతోమంది కళాకారులున్నారు. కాని ప్రజల కోసంగాని యిలా విద్యకోసం గాని 5 రూపాయలు యిచ్చిన మొనగాడు లేకుండాపోయాడు. ఇటువంటి దాతల్ని కన్న తెలుగుదేశం తెలుగు పరిశ్రమా తరించాయి" అన్నారు తిరుపతి ప్రోగ్రాములకు ముందు రోజున బెంగుళూరు యూనివర్సిటీ వారు జరిపిన సత్కార సభలో ప్రసంగిస్తూ స్థానిక సాహితీవేత్త శ్రీ కృష్ణారావు పద్మశ్రీ నాగేశ్వరరావును ఉద్దేశించి. ప్రఖ్యాత నటుడు శ్రీ గుబ్బి వీరన్న నాగేశ్వరరావు సమర్థతనూ ప్రతిభనూ అజరామరమైన ఆయన కళాపిపాసనూ పాత్రలనూ జీవితాన్నీ విశేషంగా ప్రశంసించి ఆలింగనం చేసుకున్నారు. వయోవృద్ధుడైన ఆ మహామహుణ్ణి వెంట వుండి వేదికపైకి తెచ్చారు నిర్వాహకులు. అలనాటి ప్రముఖ తార. శ్రీ వీరన్న సతీమణి శ్రీమతి జయమ్మ కూడా సభకు వచ్చారు. "మా అమ్మకూడా వచ్చింది" అన్నారు తన ప్రసంగంలో శ్రీమతి జయమ్మను ఉద్దేశించి శ్రీ నాగేశ్వరరావు. నాగేశ్వరరావుకు కొన్ని చిత్రాలలో జయమ్మ తల్లి పాత్రలు ధరించింది. బెంగుళూరులో జరిగిన యీ సత్కార సభకూ విరాళ సమర్పణ సందర్భానికీ మైసూరు గవర్నరు శ్రీ ధర్మవీర అధ్యక్షత వహించారు. శ్రీ ధర్మవీర. స్థానిక సమాచార మంత్రి శ్రీ రాజశేఖరమూర్తి. యూనివర్సిటీ అధినేతలూ శ్రీ నాగేశ్వరరావు సత్ప్రవర్తన, సాంప్రదాయాలను కొనియాడారు. బెంగుళూరులోనూ తిరుపతిలోనూ కూడా మహాసభల్లో ఒక ముఖ్యాంశం ప్రముఖంగాగమనించబడింది. బెంగుళూరు మహాసభను నిర్వహించిన వాణీ ఫిలిమ్స్ బెనర్జీ శ్రీ నాగేశ్వరరావుకు పూలమాలలు సమర్పించే వివిధ సమాజాలను పేర్కొంటూ సడన్‌గా "యన్. టి. ఆర్. అభిమాన సంఘం" అనడంతోనూ ఆ సంఘం వారు నాగేశ్వరరావుకు పూలమాల వేయడంతోనూ హర్షధ్వానాలు మిన్నుముట్టాయి అలాగే తిరుపతిలో కూడా యన్. టి. ఆర్. అభిమానులు కొందరు పూలమాలలు వెయ్యడం కూడా చాలా మందిని విస్మయంలోనూ ఆనందంలోనూ కూడా ముంచింది. "ఈ మార్పులు చాలా అవసరం." అన్నారు కొందరు "ఈ సుహృద్భావాన్ని అభివృద్ధిపరచి పెంపొందించాలి యింకా" అన్నారు మరికొందరు. "ఒకరి అభిమానులు మరొకరి మీద పేడ కొట్టడం కాదు. ఈ పరిస్థితి ఏర్పడాలి కళాకారులన్న వారి లక్ష్యం యిది అంతేగాని అది (పేడ కొట్టడం) ప్రోత్సహించడం కాదు" అన్న వ్యాఖ్యలు సర్వత్రా వ్యాపించాయి.

బెంగుళూరు తిరుపతి నగరాలలో జరిగిన యీ విరాళ సమర్పణ సమావేశాలకూ మహాసభలకూ మద్రాసు హైద్రాబాదు పరిశ్రమల నుంచి ఎందరో నిర్మాతలూ దర్శకులూ తరలి వెళ్ళారు. శ్రీ నాగేశ్వరరావు రజతోత్సవ కమిటీ కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి. కృష్ణమూర్తి. ఎన్. వి. కె. ఆర్. పబ్లిసిటీ సంస్థ అధినేత శ్రీ ప్రసాద్ యూనివర్సిటీల పాలకులతో కలిసి ఆహూతులకు సమస్త సౌకర్యాలనూ సమకూర్చడంలో విశేష కృషి చేశారు. మద్రాసు నుంచి శ్రీ కాటినేని చలపతిరావు. శ్రీ జి. వి. రామారావు కాగడా శర్మ యిత్యాది జర్నలిస్టులు కూడా యీ సభలకు తరలి వెళ్ళి ఆయా సందర్భాలకు ప్రత్యక్ష సాక్షులుగా నిలబడ్డారు. రెండు చోట్లా శ్రీ నాగేశ్వరరావు యూనివర్సిటీలకు చెరో 25,000 రు. చెక్కులూ సమర్పించారు.

★

చర్చావేదిక

పాఠకుల అభిప్రాయ ప్రకటనకు సంపాదకులు ఏకీభవించడంతో నిమిత్తం లేదు. ఇది కేవలం చర్చావేదిక మాత్రమే!

రోజులు దగ్గర పడుతున్నాయ్!

త్వరగా చిత్రాలు తయారుచేసి దేశం మీదకు వదిలితే "అర్జంట్"గా ఇన స్పెక్టైట వింపకోవచ్చు అన్న భావం ప్రస్తుత తెలుగు (చైత్ర) నిర్మాతలకు వుందిఅనడంలో అతిశయోక్తిలేదు. నాయకి నాయకుల అలింగనాలు. డ్యూయెట్లు, సెట్స్. తారలు గుడ్డపేలికలు ధరించి అర్ధనగ్నంగా విరహాలతో ఒళ్ళు విరుచుకుంటూ చేసే నృత్యాలు. క్లబ్ డాన్స్లు. ఒక కలర్ డాన్సు వుంటే "ఈజీ"గా నేడు (నిర్మాతల దృష్టిలో) ఒక చిత్రం డబ్బు చేసుకోగలదు—ఈ విధంగా నిర్మాతలు కొన్నివేల మీటర్ల చెమట కారుస్తూ పాపం రొప్పుతూ సాంఘికాలను తయారు చేస్తున్నారు. ప్రజాపీకం తరపున వీరికి నా సానుభూతి తెలియజేస్తున్నాను—ఇక పాటలు "నా స్తే ఏమందోయ్ రా చే స్తే ఏనే ఉంది మజా"—యివి నేటి సినిమాపాటలు. వెండి తెరమీద అబ్బాయి, అమ్మాయిల బూతుశృంగారం చూస్తూ పక్వతకు అతీతమైన ఆసభ్య పదజాలంతో కూడిన మాటలు పాటలు వింటుంటే యువక రక్తం బాయిలర్లో నీళ్ళు కాగినట్లు కాగక ఏమవుతుంది? "అరదాని మద్దులో పేడివుందోయ్" యిదోపాట. ఎందుకు లేదూ! ప్రతి దాని మద్దులో నూ పేడి ఉంది. అది తెలియని మగవా డెవ్వడు? పెళ్ళులో మహా జ్ఞానులు కాబోలు నేటి సినిమాకవి సామ్రాట్టులు! సాహిత్యపు పవిత్రత విలువ విస్మరించారు వీరు. మాతృభాషను వ్యాపార పరదేవాడు తన తల్లిని కించ పరుచుకున్న ట్లే" అన్నారు పూజ్యగాంధీజీ. ఏది ఏమైనా తెలుగు సినిమా పరిశ్రమ తారుమారయేందుకు రోజులు 'డీలక్స్'లా వేగంగా వస్తున్నాయ్.

—వందు పాండిరంగారావు. గుంటూరు.

అవకాశ వాదులే అంతా!

ఈ వర్ష నటుడు రామారావుకూ దర్శకుడు విఠలాచార్యకూ భిన్నాభి ప్రాయాలు కలిగి తీవ్ర స్థాయి దాకా పాగాయని స్థానిక పత్రిక 'నవ్వులరాజీ' ప్రచురించింది. ఏ నటుడూ తమ నటించే పాత్రలనే దృష్టియందుంచుకోవాలిగాని ఆయా చిత్రాల సంగీతం, సెట్స్ మొ॥ సాంకేతిక విలువ జోలి యెందుకు? తగిన జవాబిచ్చారు విఠలాచార్య. "వెంట్రుకలతో పెంచరీ చిత్రం తీశా"నన్నారు. మరి రామారావు నటించిన 'అగ్గివీరుడు' విజయం పాఠక వర్గానికి తెలియందికాదు. రామారావు యెప్పుడూ యింతే: మంచి జరిగితే తన వలన. కాకపోతే అది అందరికీ పంచుతాడు!

'సీతారామ కళ్యాణ'ానికి దర్శకుడుగా తన పేరును వేసుకోకపోవడం ఆ ఘనత తన యూనిట్ కంతటికీ దక్కాలని, మద్రాస్ ఫిల్మ్ ఫాన్స్ అసోసియేషన్ నిర్ణయంతో 'ఉత్తమ దర్శకుడు'గా తనే అందుకున్నాడు! అది మొదటి చిత్రం కాబట్టి తన దర్శక స్థాయిపై తనకే నమ్మకం లేక అలా పొంకాడు. ఆ చిత్రం గురించి అన్ని పత్రికలూ బాగా వ్రాశాయి. ఆ తరువాత 'గులేబకావళి కథ' గురించి పత్రికలు తనను మనంగా పొగడక విమర్శిస్తే 'కువిమర్శకులు' అంటూ వాపోయాడు 'ఆంధ్రప్రభ' సచిత్ర వారపత్రికలో. మొదటి చిత్రం గురించి గొప్పగా వ్రాసినపుడు కనీసం కృతజ్ఞతలు చెప్పలేని సంస్కారి రెండవ చిత్రం గురించి వాళ్ళకు తోచిన అభిప్రాయం వ్రాయగా అలా బాధపడడమెందుకు? ఇది ఆత్మ వంచనకాదా? సంస్కారి అంటూ యెవరూ యింతవరకూ కేవలం విద్యవలన కాలేదు. కారు కూడా.

ఏ నటుడైనా విభిన్న ప్రవృత్తులు గల భూమికలు నిర్వహించినపుడే గొప్పవాడౌతాడు. ఆయా పాత్రల్లో విభిన్న మనస్తత్వం వుండాలిగాని ఒకే పాత్రలో అక్కడక్కడ అప్పుడప్పుడు కేవలం విభిన్న రూపకల్పనల పాత్రలు నటించినంత మాత్రాన 'ఘనుడు' అనబడడు. అసలు ఆ పాత్రల వ్యక్తిత్వంలో మార్పు ఉండాలి. అంతే. క్యారెక్టర్ ముఖ్యంగాని పర్సనాలిటీ ప్రధానం కాదు.

జానపద పాత్రల్లో వ్యక్తిత్వం ఏముంటుంది గనుక! రాజ్యాలకోసం రాజకుమార్తెలకోసం విరోధులెవరో యెత్తులు వేయడం. అందుకు పైయెత్తులు కథానాయకులు వేయడం మంత్రతంత్ర మిశ్రమంగా నానా సంఘటనలతో ఏవో కాకమ్మ కథలు తయారు! దాదాపు యీయేటి అన్ని జానపదాలూ ఫ్లాప్ అయ్యాయి. భలే మాష్టారు, కదలడు - వదలడు. భలే తమ్ముడు, అగ్గివీరుడు, ఏకవీర (క్లాసుకు మాత్రం నచ్చింది. విజయవాడలో సైతం 5 వారాలు లేదంటే ఆర్థిక విజయమెంత?) చిత్రాలలో నటించినా ఉన్నంతలో ఉత్తమంగా నటించినది 'ఏకవీర' యందే. ఉత్తమ నటనిర్ణయానికి సంఖ్య ప్రధానం కాదు. కౌరవ పాండవ సామ్యంగా వుంటుంది. అందుకే గౌరవంగా యీసారి సినిమా బాలెట్స్ నుంచి తప్పుకోవడం?

విఠలాచార్య చిత్రాల మీద కృష్ణకు తక్కువ అభిప్రాయాలున్నాయి. మనకు నచ్చినదాన్ని తక్కువదానితో పోల్చుతాం మనం. అందరూ మెచ్చిన 'అదృష్టవంతులు' విఠలాచార్య చిత్రంలా ఉందని అన్నాడు. అందుకే సోదర పాఠకులు బి. ఎస్. రామారావు గారన్నట్లు నిజంగా విఠలాచార్య చిత్రం అంత గొప్పగా యెవరూ చూడలేదు! ఇప్పటి స్థాయిని బట్టి చూడలేము కూడా.

రామారావు, కృష్ణలతో కాగడా శర్మను కూడా అవకాశవాదిగా గుర్తించాలి మనం! 'తేనెమనసులు' టైమ్లో అదుర్తి వి. కృష్ణనూ తిట్టకుండా పత్రిక వేయలేదు శ్రీ శర్మ అప్పుడు లేని అభివృద్ధి యిప్పుడు కృష్ణలో యేముందని? కాలం కలిసొచ్చి నిలబడ్డాడుగాని; తనకు తానుగా నిలబడలేదు. 'అక్కాచెల్లెలు' అనుకున్నంత ఆర్థిక విజయం పొందకపోవడానికి కొంత కారణం కృష్ణే.

శ్రీ రామారావు, కుమారి (అప్పుడు) కృష్ణకుమారిల కథ పాఠకులకు విదితమే. కృష్ణకుమారి అప్పుడు ఆ స్టేట్ మెంట్ తనకు తానుగా తాను నిర్దోషినని బుద్ధిపూర్వకంగా యివ్వలేదు. ఇది నిజం. ఇకముందైనా తనకు రామారావు చెంత మళ్ళీ కథానాయిక పాత్రలు దొరుకుతాయనే భ్రమతో ఆత్మవంచన చేసుకుని మరోసారి మోసపోయింది! కాక నిజంగా ఆ కథ పుకారే అయితే ఆ కథ మొదలయిన 'కాగడా' కూ ఆ స్టేట్ మెంట్ యిచ్చి వుండేది. దినపత్రికలకు మాత్రమే యిచ్చింది. రామారావు అసలు యీ రగడ జోలికి రాలేదు!

అవకాశవాదులు యేమంటారో!!

—పట్టూరి బాలకృష్ణ, వి. రావు.
మచిలీపట్నం.

భానుమతి మంచితనం!

శ్రీ కాగడా శర్మగార్కి—

మీ పాఠకుడు నమస్కరించి వ్రాయునది. ఫిబ్రవరి 16వ తేదీన మీ పత్రికలో పద్మశ్రీ భానుమతిగారి గురించి రాజోలు పాఠకుడు అడిగిన ప్రశ్నకు, మీరిచ్చిన జవాబుచదివి యీ ఉత్తరం వ్రాయకుండా ఉండలేకపోయినాను. ఆమెను చూడాలని ఉందనీ- అదిసాధ్యమా అనీ సహపాఠకుడు ప్రశ్నించగా, అభిమానుల పట్ల అంత ఆత్మీయతను ప్రదర్శించే తారలు మరి లేరని. ఇక రారని మీరు జవాబు యిచ్చారు. మీ ఊహ పొరపాటని నా ఉద్దేశ్యం. అందుకు కారణం లేకపోలేదు.

నేను 10వ తరగతి చదివే రోజులలో భరణివారి "వివాహబంధం" చిత్రం విడుదల అయింది. మామూలుగా సినిమా చూద్దామని వెళ్ళి చూసాను. అందులో ఆమెనటన నన్ను ఆకర్షించింది. అప్పటి నుండి ఆమె అంటే అభిమానం. కాని అభిమానం అనేకంటె వేలంవెర్రి అనటం బాగుంటుందేమో. అప్పట్నుంచీ ఆమె నటించిన ప్రతి చిత్రం చూస్తూనే ఉన్నాను. మల్లీశ్వరి 3సం॥రాల క్రితం వచ్చినది. అప్పుడు వరుసగా 5 సార్లు చూసాను. ఆ చిత్రం ఒక్కటేకాదు ఆమె నటించిన ప్రతి చిత్రంకూడా చూస్తాను. ఆమె రచించిన 'అత్తగారి కథలు' రెండుభాగాలు. భానుమతి కథానికలు రు 7-50పై. లకు కొన్నాను. అందులో ఆమె ఫోటో (ప్రింటింగుదిలెండి) ఉంటే అది చించి. పుస్తకానికి వెనుక భాగాన అతికించి. ఆ పుస్తకం చదువుచున్నట్లు. అనగా ఆమె ఫోటోకూడా పడేటట్లు, ఫోటో తీయించుకున్నాను. నాకంటే ఆమె ఫోటోనే బాగా పడింది! రేడియోలో ఆమెపాటవస్తే ఏపని చేస్తున్నా వదలి వెళ్ళిపోతాను ఈవిషయం (అంటే భానుమతిని అభిమానించటం) అందరికీ చాలా లోకువ అయింది. నన్ను చూస్తే స్నేహితులంతా "భానుమతి తమ్ముడు వస్తున్నాడు" అంటారు ఇంట్లో మా అమ్మగారు. తమ్ముళ్లు కూడా హాస్యం చేస్తారు. నీవు అంతగా అభిమానించే భానుమతికి ఉత్తరం వ్రాయి, జవాబు వస్తుందేమో చూద్దాం అన్నారు నా స్నేహితులు. ఇంట్లో వాళ్ళు కూడా. నేను వాళ్ళతో ఛాలెంజి చేసాను తప్పక సమాధానం వస్తుందని. నేను తీయించుకున్న ఫోటోతో ఉత్తరం వ్రాసి రిజిస్టర్ (ఎక్నాలెడ్జిమెంటు ఫారం) తో కలిపి పంపాను. ఒకవారం రోజులకు నా ఉత్తరం నాకే తిరిగి వచ్చింది. అందరూ నన్ను హేళనచేసారు. ఇప్పుడు మరీ చులకన అయ్యాను. అప్పటినుండికూడా ఆమెను అభిమానించ కూడదని అనుకున్నాను. కాని ఆమె పాటలు రేడియోలో వస్తే మళ్ళీ మామూలుగా అయిపోతాను. ఆమె రచనలు చదివితేనే పట్టుదల సడలుతుంది.

శర్మగారూ

యిప్పుడు చెప్పండి. అంతలా అభిమానించే వాళ్ళను అలా నిరుత్సాహపరచవచ్చునా? నాకు భానుమతిగారంటే ఎంతో అభిమానం ఎంతో గౌరవం. ఆమెగురించి ఎవరైనా పొగిడితే నా మనస్సు ఎంతో ఆనందంతో నిండిపోతుంది. యిప్పుడుకూడా.

నేను ఆమెను అభిమానించటం తప్పా? ఈ ఉత్తరానికి జవాబు యిస్తారని తలుస్తాను.

ఒక అభిమాని. కాకినాడ.

(జవాబు 11వ పేజీలో)

చలన చిత్రాల్లో సెక్సు భూతం పుట్టు పూర్వోత్తరాలు

-ఐ. అర్జునరావు

1965 మార్చి 29 వ తేదీన అమెరికాలో విడుదలైన "ది పాన్ బ్రోకర్" చిత్రంలో ఒక నీగ్రో యువతి ప్రప్రథమంగా 'ఫ్రాక్' ఒలిచి నగ్న వక్షోజాలను ప్రదర్శించింది

హాలివుడ్ సెన్సార్ నిబంధనావళిలోని సెక్షన్ 7, సబ్ సెక్షన్ 2 ప్రకారం ఆక్షేపణీయమైన ఈ సన్నివేశాన్ని 'ఆర్టిస్టిక్ మెరిట్' పేరిట సెన్సార్ పెద్ద వదిలి వేయటం జరిగింది. హాలివుడ్ చిత్ర రంగంలో ప్రథమంగా నగ్నత్వానికి నాంది పలికింది ఈ చిత్రమనే చెప్పాలి.

వివాహం అనేది ఒక సంస్థగానేగాని, వ్యవస్థ గాకూడదని విదేశీ తారల అభిమతంగా తెలుస్తున్నది. హాలివుడ్ తారలు 'ఫ్రీ లవ్' సొసైటీని ప్రోత్సహిస్తున్నారని చెప్పటానికి సెళ్ళి. పెటాకులు లేకుండానే గర్భవతులై పిల్లల్ని కనేసిన సంఘటనలే నిదర్శనాలు.

ప్రఖ్యాత హాలివుడ్ నటి వెనిస్సా రెడ్‌గ్రీవ్‌కు ఇటాలియన్ నటుడు ఫ్రాంకోనీరోకు అక్రమ సంబంధం ద్వారా శిశుజననం జరిగింది. సంవత్సరం క్రితం ఇండియాను సందర్శించిన మియాఫారో కు-కంపోజర్ ఆంద్రి ప్రివిన్ ద్వారా. "గరల్ ఆన్ మోడల్ సైకిల్" లో హీరోయిన్‌గా నటించిన మారియానా ఫెయిత్‌పుల్‌కు "రోలింగ్ స్టోన్స్" హీరో మిక్ జాగర్ ద్వారా జరిగిన ప్రణయ కార్యకలాపాల వల్ల వివాహం కాకుండానే పిల్లల తల్లి అయ్యారు.

హాలివుడ్‌లో నిర్మించిన "నెవర్ ఆన్ సన్‌డే", "బట్టర్ ఫీల్డ్-8", "వాక్ ఆన్ ది వైల్డ్‌సైడ్" చిత్రాలలో వ్యభిచారుల జీవితాన్ని కళ్ళకు కట్టినట్లుగా చిత్రీకరించారు. కె. ఎ. అబ్బాస్ నిర్మించిన చిత్రం "షెహర్ అవ్ ఫోర్ సిటీస్" లో బొంబాయిలోని వ్యభిచార గృహాలు చూపినందుకు సెన్సార్ అభ్యంతరం తెలిపింది. ఈ విషయంలో శ్రీ అబ్బాస్ మన సెన్సార్ నిబంధనావళిని సుప్రీం కోర్టు ద్వారా ఛాలెంజి చేశాడు.

'కళ' పేరిట 'బూతు' ను కొన్ని విదేశీ చిత్రాలలో చూపిస్తున్నారు. రహస్యమైన రతిక్రీడలను బహిరంగంగా ప్రదర్శిస్తున్నారు. 'ఏడెన్ గార్డెన్' నుంచి ఉద్భవించినవాళ్లు. 'జాయలా ఒకల్ గార్డెన్' ను తయారుచేస్తున్నారు. ఈ సెక్స్ ఉద్యమం యూరప్‌లో ప్రారంభమైంది. ప్రస్తుతం "స్వీడన్" ఈ విషయంలో ప్రథమస్థానం వహిస్తున్నది. ఈ విషయంలో కొన్ని నగ్న సత్యాలను ఉదహరిస్తాను.

ఈ మధ్య స్వీడన్‌లో విడుదలైన "ఐయామ్ క్యూరియస్ - ఎల్లో" చిత్రం బాక్సాఫీసును బద్దలు కొట్టింది. ఈ చిత్రంలో హీరో. హీరోయిన్స్‌కు ఏకపత్నీవ్రతాది సత్యంపై నమ్మకం లేదు. దీనిని



కథను బట్టి సందర్భాన్ని బట్టి రసోచితమైన నగ్నతను అనుమతించింది ఖోస్లా రిపోర్టు. తెలుగు చిత్రాల్లో యిలాటి సందర్భం (కథలో) వస్తే మన తారల్ని యిలా చూపించవచ్చు నన్నమాట ఖోస్లాగారి అభిప్రాయం మేరకు. చూపిస్తే బాగుంటుంది - దేశం అటో యిటో తేలిపోతుంది కూడా.

ఎట్లా ప్రతిఘటించాలి? సమ్మెల ద్వారానా? సత్యాగ్రహం ద్వారానా? వారల్లాంటి దేమీ చేయలేదు. మరేం చేశారో తెలుసా? పట్టపగలు రాజభవనం ముందు - స్వీడన్ జాతీయగీతం వినపడుతుండగా - గుడ్డలు పూర్తిగా విప్పుకొని రతిక్రీడలు సలిపారు

"సమ్మర్ ఆఫ్ ది లైన్" అనే స్వీడన్ చిత్రంలో ఒక జ్యోతిష్కుడు విద్య నభ్యసించాలని గ్రామానికి వెళ్తాడు. ఆ గ్రామంలో ముగ్గురు యువతులతో పరిచయమౌతుంది. తర్వాత ఆ జ్యోతిష్కుడు ఆ ముగ్గురు యువతులను వరుసగా ఎట్లా రతిక్రీడలు సల్పిందీ వెలుగు నీడలలో విశదంగా చూపించారు.

డెన్మార్కు చిత్రం 'రెడ్ మాంటిల్' లో రాడీ వేషం వేసిన కథానాయిక చిత్రంలోని సగభాగం వరకూ ఒంటి మీద నూలుపోగయినా లేకుండా నగ్నంగా అగుపించింది.

ఇటలీ చిత్రం "దియోరమ్" లో ఒక ప్రయాణీకుడు కుటుంబంలో అతిథిగా వస్తాడు. ఆ కుటుంబంలో తల్లి, తండ్రి, కొడుకు, కూతురు, పనిపిల్ల ఉంటారు. ప్రయాణీకుడుగా నటించిన "టెరెన్స్ స్టాంప్" ఆ ఇంటిలోని వారందరితో పడుకుంటాడు. చివరకు తండ్రి, కొడుకులతో కూడా! ఈ చిత్రానికి ప్రఖ్యాత ఇటాలియన్ దర్శకుడు పసోలిని దర్శకత్వం వహించారు.

'కాండీ' అనే ఫ్రెంచి చిత్రంలో కథానాయిక పదిహేను సంవత్సరాలుగా తన ఎట్లా ప్రణయ కలాపాలు సాగించిందో వివరిస్తూ చివరకు తన తండ్రితో జరిగిన అనుభవాన్ని కూడా వివరిస్తుంది. చిత్రం చివరలో బుద్ధుని విగ్రహంముందు నిల్చొని ప్రార్థిస్తూండగా తుఫాను తాకిడికి విగ్రహం మీదపడుతుంది. విగ్రహం మీద నుంచి తీయకుండానే ప్రీస్టు కుత్రంగా ఆమెతో రమిస్తాడు.

ఈమధ్య జరిగిన నాల్గవ అంతర్జాతీయ చిత్రోత్సవంలో పాల్గొన్న 'స్టెయిర్ కేస్' చిత్రంలో ప్రసిద్ధ నటుడు రిచర్డ్ బర్టన్-రెక్స్‌హారిజన్ హోమోసెక్సువల్ క్రియలో పాల్గొంటారు.

ఈ ఉత్సవంలోనే బంగారు నెమలి బహుమతి పొందిన "డమ్నెడ్" చిత్రంలో తనయుడు తల్లిని బలాత్కారం చేసే సన్నివేశాలున్నాయ్.

ఇటువంటి ఉదాహరణలు చాలా వున్నాయ్. భారతీయ చలన చిత్రాలలో పైన పేర్కొన్న సన్నివేశాలు మనకు త్వరలో అగపడగల పరిస్థితులగుపిస్తున్నాయ్. సెన్సారు నిబంధనావళిని బ్రద్దలు చేసే చిత్రాలు రాగల కాలం ఎంతో దూరం లేదు. •

“మునిమాణిక్యం”గా మారిపోయిన అల్లురామలింగయ్య : పా



కాంతారావు కౌగిలి నిజంగా యిలాగే వుంటే ఆయన యిక ముందు అవి చూపించడం మానెయ్యాలి. విజయలలితకే కాదు ఎవరికైనా అంతకోపమూ అంత బాధాకలుగుతాయి. “మెరుపు వీరుడు”లో ఒక దృశ్యం.

రామకృష్ణ వెర్రికేక


పానగల్ పార్కు దగ్గర రెండు కళ్యాణ మండపాలు వున్నాయి. ఈ మధ్య జరిగిన ఒక పెళ్ళి సందర్భంగా హీరో రామకృష్ణకు యిన్విటేషన్ వచ్చింది. కార్లో బయలుదేరి వెళ్ళాడు రామకృష్ణ. కూడా శుభలేఖ తేవడం మరచిపోయాడు. తీరా చేపి అక్కడున్న రెండు కళ్యాణ మండపాల్లోనూ రెండు పెళ్ళిళ్ళు జరుగుతున్నాయి. ఏ కళ్యాణ మండపంలో తన వాళ్ళ పెళ్ళి జరుగుతోందో గ్రహించటానికిగాను దూరంగా కారు ఆపుచేసుకొని అందులోనే కూర్చున్నాడు హీరో. ఎవరైనా కనిపిస్తే సంగతి తెలుస్తుందని అతడి ఆశ. ఈలోగా కారు దగ్గరకు ప్రౌఢ వయస్సుండి లావుగా వున్న ఒకావిడ వచ్చింది. ఏం కావాలన్నాడు రామకృష్ణ. “ఎక్కనా!” అందట ఆమె! తమిళం సరిగా అర్థంకాక ఏదో చెప్పాడురామకృష్ణ చెయ్యూపుతూ. ఆవిడేమనుకుందో తలుపు తీసుకుని టక్కున కార్లో కూర్చుంది. అదిరిపోయాడు పాపం! “ఏయ్: దిగు: దిగు:” అన్నాడతను క్రిందకు దిగి. దిగుతాను డబ్బియ్యి (దుడ్డు) అందా పెద్దమనిషి. “ఎందుకు!” కంగారుగా అరిచాడు రామకృష్ణ. “ఊరికే

(తరువాయి 14 వ పేజీలో)




అంతవరకూ వచ్చాక దేవికాలోచిస్తున్నట్టు కొత్త పిల్ల—పెద్దగా భయ

ఏముంటుంది గనుక! “ధర్తీ” చిత్రంలో రాజేంద్రకుమార్, వైజయ



హైదరాబాద్‌లో జరిగిన ఘంటసాల రజతోత్సవ సందర్భంగా వచ్చిన హిందీ తారలు దేవానంద్ వహిదా రహిమాన్‌లతో శ్రీ నాగేశ్వరరావు ఘంటసాల.



ఊయల బాగుందిగాని అవసరానికి చాలా యిబ్బంది. “ఉపాధ్యాయిని నీవు” అన్న జయశంకర్. నటనలోనే కాదు రామ రామ విగ్రహంలో కూడా తగు బరువు

...మలింగయ్య : పానగల్ పార్కు దగ్గర రామకృష్ణ వెర్రికేక!



...వచ్చాక దేవికాలో చిస్తున్నట్టు కొత్త పిల్ల—పెద్దగా ధ...డవలసింది
...ది గమక: "ధర్తీ" చిత్రంలో రాజేంద్రకుమార్, పోవియా సహానీ


మునిమాణిక్యంగా రామలింగయ్య

"దూరం నుంచే చూడు. దూర దృష్టి అవసరం. అప్పుల వాడు వస్తున్నాడంటే ఆ పేవ్‌మెంట్ మీదనుంచి యీ పేవ్‌మెంటు మీదకు తప్పుకో. ఇటొస్తే ఆ పేవ్‌మెంట్ మీదకు తప్పుకో. చాలా బిజీగా పోతున్నట్టు నటించు. ఏమీ మాట్లాడ లేడు. అదవా-ఆపి "ఏమయ్యా...." అనీ అనకుండానే సీరియస్ అయిపో. "మంచి మర్యాదా లేదా? ఎవరను కుంటున్నావ్? ఏమైనా అడగదలిస్తే మాట్లాడదలిస్తే యింటికి రా. నాకో యిల్లుంది. అడ్రస్ వుంది. బజారు మనిషనుకున్నావా?" అని గదమా యించెయ్. వాడు నీకంటే ఘటికు డైతే "పోవయ్యా! చెప్పావ్ కబుర్లు! ఎందు డబ్బిక్కడ పెట్టి కదులు!" అంటాడు. కంగారు పడకు. మళ్ళీ గదమాయించడానికి ట్రై చెయ్యకు. పదిమందిలో కాలరు పట్టుకుంటాడు. వాడి ముఖం చూడు. వ్యవహారం రివర్సు అవుతోంది అనిపించిందా "ఇలా రండి" అని ఒక్క అడుగు పక్కకి పిల్చి వరసగా ఓ వంద కష్టాలు చెప్పేసి చేతులు పట్టుకుని కాళ్ళు అను. పెద్ద గొడవుండదు."
—యిలా సాగిపోతోంది అలు రామ లింగయ్య ఉపన్యాసం ఓకాపీసులో.

తరువాయి 14 వ పేజీలో)



కొత్త హీరోయిన్ లక్ష్మికి అన్నీ సక్రమంగానే వున్నాయిగాని! ఎందుకో నిండుదనం దండిగా పుష్టిగా కనిపించడంలేదు. కొంచెం బాగాతినాలి పళ్ళు! "మెరుపు వీరుడు"లో!



...అవసరానికి చాలా యిబ్బంది. "ఉపాధ్యాయిని నీవు" అన్నట్లు ముఖం పెట్టాడు
...లోనే కాదు రామ రామ విగ్రహంలో కూడా తగు బిరువు తూగుతున్న దేవిక.



వానన చూసుకుంటున్నారా? ఆమమావించుకుంటున్నారా? లేక ముద్దు పెట్టుకోవడం సొగసా? ఏమో—అర్థం కావడం లేదు. ఒక తమిళ చిత్రంలో రవిచంద్రన్‌వల్ల ఆ లాటి యిబ్బందికి గురైంది మన విజయనిర్మల

వార్తలు-విశేషాలు

డ్రెస్ డిజైనర్ గాంధీ చిత్రం

నవ భావాలలో ప్రస్తుత వాతావరణాన్ని యధాతధంగా హృదయ ఫలకం మీద ముద్రింపబడేటట్టుగా రచయిస్తున్న రచయితలను రచయిత్రులను తెలుగు పరిశ్రమ గుర్తించి ఆహ్వానించింది: ఆహ్వానిస్తోంది

శ్రీమతి ద్వివేదుల విశాలాక్షి ఊహా విరచిత సారాంశమే "వారధి" ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ధారావాహికగా ప్రచురింపబడి ఆంధ్ర ప్రజల మన్ననల నందిన ఈ నవలనే శ్రీ వి. యస్ గాంధి గిరిధర్ ప్రొడక్షన్స్ పేరిట నిర్మిస్తున్నారు

శ్రీ గాంధీ తెర వెనుక-ఆంధ్ర ప్రేక్షకులకు చిరపరిచితులే—గత పదునైదు సంవత్సరాలుగా డ్రెస్‌డిజైనరుగా సాటిలేని-తారలను కన్నుల కింపుగా కనిపింపజేసిన ఘనత శ్రీ గాంధీకి దక్కుతుంది.

ప్రఖ్యాత రచయిత్రి కధావస్తువు. రూపకల్పన చేయగల్గిన శ్రీ. పి. యస్. రావ్ దర్శకత్వం.

మచ్చుకి—

వేణుగాన లోలుని గన

వేయి కనులు చాలవులే!

ఇది వీణారవళి.... ఈ పాటను శ్రీమతి సుశీల పాడగా మీనాక్షి గృహంలో రాధ (విజయనిర్మల) మీద చిత్రీకరించబడింది.

మరి మీనాక్షి—

మీనాక్షిగా (జానకి) విందుగా సుప్రభాతం పాడుతుంది. తెర వెనుక శ్రీమతి సి. లీల- ఆ వెంకటేశ్వరుని భక్తి పారవశ్యంతో ప్రార్థిస్తుంది.

ఇప్పటి వరకూ 7½ రీళ్ళకు పైగా తయారైన ఈ చిత్రంలో-జానకి. కృష్ణ. ప్రభాకరరెడ్డి. రేలంగి, రాజబాబు ధూళిపాళ. బాలకృష్ణ. విజయనిర్మల, హేమలత. అనురాధ. బేబి బ్రహ్మాజీ. మాస్టర్ ఆదినారాయణ. బేబీ డాలీ మొదలయిన నటీ-నటులు పాల్గొన్నారు.

ఈ చిత్రాన్ని మే నెలలో విడుదల చేయుచున్నామని శ్రీ గాంధి మొన్న 14 నుండి 16 ఫిబ్రవరిలో జరిగిన హెడ్యూలులో-నిర్మలంగా ఆత్మ విశ్వాసంతో-చెప్పారు.

మాధవ రావు తాళిబొట్టు

"స్వామీ! నా సర్వస్వాన్ని నీకర్పిస్తాను. కాని నాయీ సర్వస్వాన్ని పది కాలాలపాటు చల్లగా చూడు తండ్రీ!" అని తాళిబొట్టు కళ్ళ కద్దుకుంటుంది! యిది హైందవ స్త్రీ తొలి పలుకు తాళి మీద చేయి వేసి దిన కృత్యాల్లో కృంగిపోయే ముందుగా చేసే మూగ ప్రార్థన.


స్త్రీ జాతి మేలుకొంది. స్త్రీ భాగవాహిని ఒక కుటుంబ గౌరవం. మర్యాద. ఆమె భుజస్కంధాల మీద ఆధారపడి వుంది. తాను దహింప బడుతున్నా చల్లటి కాంతి పుంజాల్ని వెదజల్లే దివ్యశక్తి స్త్రీ మూర్తి ఆమె ఆక్రందనల్ని భగవంతుడు వినాలి. ఆమె పసుపు కుంకుమ పది కాలాలపాటు నిలపాలి. మగవాడు చేసే అన్యాయాలకు ఆని వీటికి మగువ మాంగల్యం కాదు "ఖరీదు". ఈ భావాన్ని ఇతివృత్తంగా రమణీయంగా చిత్రించిన చిత్రమే తాళిబొట్టు.

తారాగణం — కృష్ణ కృష్ణంరాజు విజయనిర్మల విజయలలిత జ్యోతిలక్ష్మి సూర్యకాంతం రాజబాబు రమాప్రభ నాగయ్య సాక్షి రంగారావు పెరుమాళ్ళు (అతిధి) నటుడు బాలయ్య

సాంకేతికనిపుణులు -మాటలు-పాటలు -ఆచార్య ఆత్రేయ. సంగీతం-కె. వి. మహాదేవన్. ఛాయా గ్రహణం-యం కె. రాజు. నృత్యాలు - హీరాలాల్. కథ. స్క్రీన్‌ప్లే దర్శకత్వం-టి. మాధవరావు. మార్చి నెల రిలీజ్ చేస్తున్నారు.

మెరుపు వీరుడు దర్శకులు హరి

కొత్త సంవత్సరం వచ్చింది. క్రొంగ్రొత్త అందాలను వెదజల్లుతూ. రంగులంగుల శోభలను చిలకరిస్తూ నూతన భవిష్యత్తును సృష్టిస్తూ చిత్రపరిశ్రమ మరో క్రొత్త దర్శకుణ్ణి పరిచయం చేస్తున్నది. దర్శకుల జాబితాలో తొలిసారిగా పాదం మోపబోయే ఆ వ్యక్తి శ్రీ బి. హరి నారాయణ. గతరెండు దశాబ్దాలుగా చిత్ర రంగములో గడించిన అపారానుభవం, ఎడిటర్‌గా మన చిత్రాలతోబాటు పరిభాష చిత్రాలకు సైతం పనిచేసి ప్రతిభావంతుడిగా పేరుతెచ్చుకొన్న వ్యక్తిత్వం ఈ నూతన దర్శకుడి వెనుక దాగున్నాయి. చిత్రరంగముతో తెరవెనుక నిపుణులందరిలోకి ఎడిటర్‌ది చాల క్లిష్టమైనపాత్ర. దర్శకుడు షూట్ చేసిన ఫిలింని సందర్భోచిత ప్రజ్ఞను జతపరుస్తు చిత్రం విడివిడి ఎక్కువలేకుండ ప్రేక్షకులను రంజింపచేసే విధంగా కలుపుకుంటూ బోయే ప్రధాన సూత్రధారి ఎడిటర్. అటువంటి క్లిష్టతరమైన భూమికలోనే ప్రతిభాశాలిగా పేరు తెచ్చుకున్న శ్రీ బి. హరినారాయణ నేడు దర్శకుడుగా సైతం రూపొంది తన ప్రజ్ఞా ప్రాభవాలను తెలియజెప్పబోతున్నారు.



హరి నారాయణ

శ్రీ బి. హరినారాయణ నెల్లూరులో జన్మించారు. 1950 లో చిత్రరంగంలో ప్రవేశించారు. కే శే, గోపీచంద్ వద్ద "శ్రీ లక్ష్మమ్మ కథ" చిత్రానికి సహాయ దర్శకుడుగా పనిజేశారు. అటు పిదప భరణీ సంస్థలోచేరి శ్రీ రామకృష్ణరావువద్ద పలుచిత్రాలకు సహకార దర్శకునిగా భాగం పంచుకుంటూనే మరో వైపు ఎడిటింగ్ వైపు తమ దృష్టి మరల్చారు ఫలితంగా 1956 లో శ్రీ హరినారాయణ స్వంతంగా "స్వంత ఊరు" చిత్రానికి ఎడిటింగ్ నిర్వహించి కృతకృత్యులైనారు. అటుపిమ్మట ఆ రంగములోనే స్థిరపడి మన చిత్రాలకేగాక పలు పర భాషా చిత్రాలకు సైతం ఎడిటర్‌గా పనిచేసి చక్కని పనిదనం ప్రదర్శించి విజయులైనారు. భక్త జయదేవ "గృహలక్ష్మి" "పెళ్లిరోజు" "శ్రీరామకధ" "తారాశశాంకము" ఆది గాగల తెలుగు చిత్రాలకు "మిస్సల్ వీరన్" "శోభ" "వచ్చమలై కురత్తి" మున్నగు తమిళ చిత్రాలకు "గౌరి" "నవకోటి నారాయణ" "నానే సౌభాగ్యవతి" వంటి కన్నడ చిత్రాలకు "సామ్రాట్ పృధీరాజ్" అన్న హిందీ చిత్రానికి. "భక్త జయదేవ్ అన్న బెంగాలి చిత్రానికి ఎడిటర్‌గా పనిచేసి పరిశ్రమకు ప్రీతిపాత్రమైన వ్యక్తి కాగలిగారు. త్వరలో రాబోయే "కదానాయిక మొల్ల"కు కూడా ఎడిటింగ్ శ్రీ హరినారాయణ నిర్వహించినదే. దాదాపు 40 పైచిలుకు చిత్రాలకు ఎడిటింగ్ నిర్వహించి అచిరకాలంలోనే ప్రముఖ వ్యక్తిగా భాసిస్తున్న శ్రీ హరి నారాయణను అజంతా మూవీస్ వారి "మెరుపు వీరుడు" చిత్రం దర్శకుడుగా పరిచయం చేస్తున్నది.

గత ఇరవై ఏండ్లుగా చిత్రసీమను కూలంకషంగా అర్థం జేసుకుని ఎడిటింగ్ వంటి క్లిష్టతర బాధ్యతలోనే ప్రముఖుడుగా పేరుతెచ్చుకున్న శ్రీ హరినారాయణ దర్శకుడుగా ఎన్నో క్రొత్త పంథాలతో అద్భుతంగా చిత్రించిన "మెరుపు వీరుడు" చిత్రంద్వారా ఆంధ్ర ప్రేక్షకుల ఆదరాభిమానముల నందుకుని దర్శకుడుగా కూడా తన భవిష్యత్తుకు చక్కని సోపానాన్ని అమర్చుకోనున్నారు ఇందులో ప్రప్రధంగా నటనపూర్ణ కాంతారావు ద్విపాత్రాభినయం నయనాలపంటలైన క్రొత్త జంటల శృంగారం ప్రేక్షకుల మీద సమ్మోహనాస్త్రాలుగా పనిచేస్తూ దర్శకుడుగా అఖండ విజయాన్ని అందుకోగలరనుటలో సందేహము లేదు. మరోరెండు చిత్రాలు శ్రీ హరి నారాయణ దర్శకత్వంలో ప్రారంభించనున్నారు.

పసిడి మనసులు

జనవరి 26 నుంచి ఫిబ్రవరి 6 వరకు అవిరామంగా జరిగిన ఉషశ్రీ ప్రొడక్షన్స్ వారి సాంఘిక చిత్రం "పసిడి మనసులు" చిత్రం రెండవ షెడ్యూలు ముగియటంతో పదకొండు రీళ్ళ చిత్రం పూర్తయింది. కుటుంబ సమస్యలను పరిష్కారంచేసే హృదయ విదారక సన్నివేశాలు, చదువు రాని భర్త శోభన్‌బాబును విద్యావంతురాలైన భార్య శారద చదువుపై ఆసక్తి కలిగించి చదివించే చక్కని సన్నివేశాలు యిప్పటికి చిత్రీకరించడం జరిగింది రెండు పాటలను కూడా చిత్రీకరించారీ షెడ్యూలులో.

ఫిబ్రవరిలో జరిగిన మూడవ షెడ్యూలులో శోభన్‌బాబు, కె. వి. చలం కె కె. శర్మ (పోలీసులుగా) నటించారు.

"రాణీ ఊరగాయల కంపెనీ" యజమానులుగా మీనాకుమారి—ఆమెను బలాత్కారం చేయబోయిన జనార్ధనరావును శక్తిలేని పీటిల్ రాజ్‌బాబు ఎదుర్కొనబోయి అతని చేతిలో చిత్తుగా శరీరాన్ని మర్దన చేయించుకొని ఆ బాధతోనే —శరీరం హూనమైనా—మీనాకుమారిని వదులుకోలేక "నేను నీ బావను" అని బొంకి ఆమెను తన వలలో వేసుకోవటం చిత్రీకరించారు.

ఫిబ్రవరి 26 నుంచి మార్చి 7 వరకు అవిరామంగా జరుగనున్న నాల్గవ షెడ్యూలులో ఇన్‌డోర్—ఔట్‌డోర్ దృశ్యాలను చిత్రీకరిస్తారు హీరో శోభన్‌బాబు తన మిత్రబృందంతో హీరోయిన్ శారదను ఉడికిస్తూ పాడే పాటను మద్రాసు నగరవీధుల్లో చిత్రీకరిస్తారు ఈ సమయంలోనే రాజ్‌బాబు. మీనాకుమారి ఊరగాయల జాడీలను కార్లోపెట్టి వీధి వీధికి తిరిగి అమ్మటాన్ని కూడా చిత్రీకరిస్తారు.

మానవత్వపు విలువలను చక్కగా విశదీకరించే ఈ చిత్రంలో మొత్తం ఆరు పాటలుంటాయి ఇప్పటికి ఐదు పాటలు రికార్డు చేసి రెండు పాటలను చిత్రీకరించారు.

నటవర్గం - శోభన్‌బాబు గుమ్మడి రాజ్‌బాబు పెరుమాళ్ళు రామ్మోహన్ చంద్రమోహన్ కె. వి. చలం ఏడిద నాగేశ్వరరావు కె. కె. శర్మ అర్జా జనార్ధనరావు త్రినాధరావు శారద విజయలలిత మీనాకుమారి మాలతి పద్మాంజలి పుష్పకుమారి విజయదుర్గ మొదలగువారు.

కృష్ణకుమారికి కన్నీరా? ఎందుకు?

అమాయకుల ఉసురు తగలకపోతుందా?

ఏమంటారు విజ్ఞులు?

ఆంధ్ర దేశములో రామారావు అభిమాన సంఘాలు, నాగేశ్వరావు అభిమాన సంఘాలు పుట్టి గొడుగుల్లా లేచి ఒక వర్గము వారిపై మరొక వర్గము వారు కలహించుకోవడముకూడ జరుగుతున్న విషయమే. అయితే అభిమానము కొలది స్థాపించుకొన్న ఈ అభిమాన సంఘాలు అక్కడక్కడ ప్రజాహిత కార్యాలుకూడా చేస్తున్నాయి-మరికొన్ని చోట్ల మాటలతో మొదలై కొట్లాటలవరకూ సాగుతున్న యీ దురభిమానాలు దురాగతాలు అరికట్టేదెవరు? తమ అభిమానులు 'అభిమాన సంఘము' స్థాపిస్తున్నారంటే ముందుకు దూకి శుభకాంక్షలు తెలపడము ఆయా నటులు బుద్ధిపూర్వకంగా జరుపుతునట్లే గదా! చాలా చోట్ల అక్కినేని అభిమానుల నుద్దేశించి మాట్లాడుతూ యీ అభిమాన సంఘాలు దురభిమాన సంఘాలుగా మారకూడదంటూ హితవచనాలు పలకడము రివాజయిపోయింది, అలా హితవచనాలు పలికినపుడు యీ అభిమాన సంఘాలను వేరుగా ఖండించాలి, అంతేగాని ఎవరూ యీ సంఘాల పురోభివృద్ధికి పాటుపడకూడదు.

"అదృష్టవంతులు" విఠలాచార్య పినిమాలాయుంది అని శ్రీ శర్మ గారు అన్నారని అలాంటి చిత్రమును విఠలాచార్య తీయలేదని ఒక పాఠకుడు తన ఆవేదనను వ్యక్తపరిచాడు. "అదృష్టవంతులు" వంటి కుప్పిగంతుల చిత్రము రావడము కళామ తల్లి దురదృష్టవశము. అందులో హీరో అక్కినేని అమ్మాయిల వెంబడి కులకడము కుప్పి గంతులు వేయడమె హీరోయిజాన్నే చాటుతుందా? ఇంతటి బజారు సరుకు గల చిత్రాన్ని విఠలాచార్యకూడా తీయలేడేమో! శ్రీ శర్మ గారు అన్నదాంట్లో పొరపాటేమీలేదు. వెకిలి చేష్టలు కుప్పిగంతులు వేసుకుంటూ క్రిష్ణ నటిస్తాడని విమర్శించే విజ్ఞులు అదృష్టవంతులు, భలేరంగడు, చిత్రాలలో అక్కినేని నటనకేమంటారు? ఎందుకు అక్కినేనిని విమర్శించలేరు?

జి. వి. స్వామి, మూనెపల్లె

(6 వ పేజీ తరువాయి)

(డియర్ బ్రదర్! మీ ఉత్తరం చూసి ఎంతో కలతపడ్డాము-అవిడకూడా తన అభిమానులైన మీలాటి వార్ని మీ బాధనూ గుర్తించాలని యిక్కడ మీ లేఖ ప్రచురించాము. ఒక్కటి మనసులో పెట్టుకోండి మంచిని అభిమానిద్దాం. ప్రతిఫలం రాకపోతే విచారం అనవసరం. ఎవరంతవాళ్లు వాళ్ళు. నా అనుభవంలో శ్రీ మతి భానుమతి ఉత్తమ మహిళ, సంస్కారం సౌజన్యంవున్న తార. అప్పు డప్పుడు ఎవర్నీ కేర్ చెయ్యకపోవచ్చును. కొన్ని శతాబ్దాలకు పూర్వం ఏదేశానికో మహారాణి అయి పుట్టివుంటుంది, ఆ వాసనయింకా పోలేదు! అంతే! అలా సరిపెట్టుకుందాం—ఎడిటర్)

అప్పుడు మీరు పడ్డ బాధకు ఫలితం!

శ్రీ అక్కినేని సత్కార సభలో జిత్తులమారి కృష్ణకుమారి కన్నీళ్ళు కార్చిందా? ఎందుకూ? నాగ్ అయినా తన వలలో పడతాడో లేడోనన్న భీతితోనా? కావచ్చు!!! తాము చెడినది కాకుండా గౌరవప్రదంగా జీవనం చేస్తున్నవారిని కూడా నిష్కారణంగా రచ్చకీడుస్తారు పీడపురుగులు! ఈ కృష్ణకుమారి కూడా యీ కోవకు చెందినదే! ఎంత ఏడ్చినా నగచినా ఆమె పట్ల ఎవ్వరూ "జాలి" చూపరు. నిర్మాతలు కృష్ణకుమారికి ఎందుకిస్తారు పాత్రలు? ఆమె నట జీవితం పరిసమాప్తి అయినట్టే! అప్పుడు మీరు పడ్డ మానసిక బాధ ఫలితం వూరికే పోతుందా మరి! శ్రీ మధుసూధనరావు ఊర్వశి ప్రశంస మార్వెలెస్; ఎడిటోరియల్‌లో మీరు బయలుపరచిన నగ్నసత్యాలు అపూర్వంగా ఉన్నాయి. ప్రతి సంచికనూ విశిష్టంగా రూపొందించి యిస్తున్న మీకు థాంక్స్!

చందు సాంబశివరావు, గుంటూరు.

సెక్సు బిజినెస్

యీనాటి మన తెలుగు చిత్రాలలో మనకు కనిపించే శృగారం ప్రేక్షకుల హృదయాలలో సెక్స్‌ను రేకెత్తించేలా ఒకరి నొకరు గాఢ పరిష్వంగంలో లోకాన్ని మరచేలా నటించడం! యీ చిత్రాలద్వారా ప్రేక్షకులకు మనమెంత వరకు నీతిని ప్రభోదిస్తామన్న ఆలోచన నిర్మాతలలో కలగక పోవడం మన దురదృష్టం, డుబ్బుకాశపడి అభిమానాన్ని నిలువునా ఛీల్చివేసి నటించడం. అది నటనే అయినా ప్రేక్షకుల హృదయాలపై ఎంతవరకు ఆదృశ్యాలు పనిచేస్తున్నాయని గమనించక పోవడం కేవలం హేయం!

యీవిశాల విశ్వంలోకి అడుగువెట్టి పది వసంతాలైనా దాటని ఓ పసిబాలుని లేత మనసులో అలాంటి శృంగార దృశ్యాలు ముద్రితమై అవే దృశ్యాలను గురించి ఆలోచిస్తూ పువ్వులాంటి భవిష్యత్తును వదలి ముళ్ళపై తను భవిష్యత్తును నిర్మించుకుంటారు. సెక్స్‌కు బానిసను చేసి ఆ పసిబాలుని బ్రతుకు దుర్భరం చేస్తున్నామని మన నిర్మాతలు ఎందుకు గ్రహించరు? సంస్కృతికి సభ్యతకు తల మానికమైన ఆంధ్రదేశంలో జన్మించి మన నిర్మాతలు తీసే చిత్రాలు ఇవేనా? లాభాలనే ధ్యేయంగా భావించి నాగరికత అన్న పేరుతో ఆత్మ వంచన చేసుకోవడమేనా నేటి చిత్రాలు నిర్మించడంలోని పరమార్థం? యీ చిత్ర నిర్మాతల స్వార్థానికి దేశం బలికావలసినదేనా? రెండు క్లబ్ డాన్సులు. మరో రెండు యుగళ గీతాలు, రెండు ఫైటింగ్ సీనులు చూపి "శుభం" అన్న అఖరి టైటిల్‌తో ఎండ్ చేయడమేనా చిత్ర నిర్మాణం? ఆఖరున చూపే "శుభం" అన్నపదం ఎవరికి శుభం కలగాలని? శృంగార దృశ్యాలను కొల్లలుగా చూశామన్న ప్రేక్షకులకా? లేక లక్షలకొద్దీ లాభాలు రావాలన్న నిర్మాతలకా? ఏది శుభమో దేనికి శుభమో తెలియక నిర్మించే చిత్రాలకు అంతంలేదా?

యీనాడు ఆంధ్ర దేశంలోని పెద్ద నగరాలు మొదలు చిన్న పల్లెలవరకు ప్రాకిపోయిన పాటలు కేవలం సెక్స్ పాటలు మాత్రమే, రెండు సెక్స్ గీతాలు వ్రాయడమేనా ఒక రచయిత లక్ష్యం? ఆసెక్స్ గీతాలవల్ల ఎందరు పాడౌతున్నారని ఆ రచయితలు ఎందుకు ఆలోచించరు?

"మై మరపించే పాటలతో, స్వర్గలోకాలలో తేలించే జ్యోతిలక్ష్మి నృత్యాలతో అందాలతార విజయలలిత మిమ్ములను అందాల అంచులదాక తీసుకెళ్తుంది" అన్న ప్రకటనలతో తాము సాధించే ప్రగతిని ఏమనుకోవాలి?

నాగరికతపేరున సంస్కృతిపై కొన్ని వందల మెగాటన్నుల బాంబ్ వేసి నాశనం చేయడమేనా? యిలాగే సెక్స్ చిత్రాలు తీస్తూవుంటే జాతి మనగడకే ముప్పు తప్పదు.

సి. యం. వెంకటేశ్వర్,
ఎమ్మిగనూరు.

చెడు ఎవరు చేసినా ఒకటే!

ఎడిటర్‌గారికి—

ఖమ్మంలోని ఎ. నాగేశ్వరావుగారి ప్రసంగం గూర్చి మేము వ్రాసిన లేఖను విమర్శించిన శ్రీ కె. నారాయణరావు (కూమని)గారికి సమాధానంగా ఈ లేఖను వ్రాయకుండా ఉండలేక పోతున్నాము. సహృదయంతో, నిష్పాక్షిక దృష్టితో మా యీ లేఖను ప్రచురిస్తారని ఆశిస్తున్నాం.

"చిత్రాలలోని పోస్టర్లపై పేడ వేయటానికి ఎవరికైనా ఎలా మనసొప్పుతుంది! పేడలో పురుగులుంటాయే!" అని హేళనగా మాట్లాడి రైతు సోదరులను కించపరచారని నారాయణరావుగారు విమర్శించారు.

శ్రీ నాగేశ్వరావుగారి పై ప్రసంగ భాగం రెండు వైపులా పదునున్న కత్తి లాంటిది. దానికి ఎన్నో అర్థాలను చదివె వారి మన స్తత్వపు మంచి-చెడులను బట్టి తగినట్లుగా వెతుక్కోవచ్చును. సోదరుడు నారాయణరావుగారు తీసిన విపరీతార్థాన్ని బట్టి వారి మన స్తత్వం ఏ కోవకు చెందినదో!—

నాగేశ్వరావుగారి ప్రసంగ భాగం కేవలం పోస్టర్లపై పేడ వేసేవారిని ఉద్దేశించి అన్నదే కాని దేశానికి వెన్నెముక లాంటి రైతులనుద్దేశించినది కాదు.

ఆ మాటకొస్తే నాగేశ్వరావుగారు ఆంధ్రదేశపు రైతుబిడ్డ. వారా విషయాన్ని సభలలోను, అనేక సందర్భాలలో సగర్వంగా చెప్పుకున్నారు. అది సోదరుడు నారాయణరావుగారికి తెలిసుండకపోవచ్చు.

అంతేకాదు—నాగేశ్వరావుగారు కర్షకులను వ్యవసాయాన్ని అనేక విధముల ప్రోత్సహిస్తున్నారు. దానికి ఉదాహరణ ఏలూరులోని 'అన్నపూర్ణా పల్వరైజింగ్ మిల్స్'. కేవలం ధనసముపార్జనకే ఏ. యన్. ఆర్. గారు దానిని నెలకొల్పి ఉండవచ్చు నంటారేమో—సోదరుడు నారాయణరావుగారి లాంటివారు. కాని నాగేశ్వరావుగారికి ధనార్జన కోసం అటువంటి వాటిని నెలకొల్పవలసిన అవుసరం లేదని. కాలుమీద కాలు వేసుకు కూర్చున్నా ఏ. యన్. ఆర్. గారి సంవత్సరాదాయం 'ల'కారములలో ఉంటుందని. అయినా కర్షకులన్నా, వ్యవసాయమన్నా ఏమాత్రం యిష్టం లేనపుడు 'పల్వరైజింగ్ మిల్స్' లాంటి వాటినే ప్రత్యేకించి నెలకొల్పవలసిన అవసరం అక్కినేనిగారికి అంతకన్నా లేదని శ్రీ నారాయణరావు గమనిస్తే చాలా మంచిది.

ఇప్పటికైనా ఆయన ఏ. యన్. ఆర్. పై ప్రసంగ భాగాన్ని కేవలం పోస్టర్లపై పేడగొట్టే చీడపురుగులనుద్దేశించి అన్నదే ననీ, రైతు సోదరుల నుద్దేశించి అన్నట్టిది

(తరువాయి 12 వ పేజీలో)

హో హో...పద్మశ్రీలు రేషను కార్డులా?...కావు!

పద్మశ్రీలూ రేషన్ కార్డులూ!

ఫిబ్రవరి 15 "కాగడా" లో 'చర్చా వేదిక' శీర్షిక చదివాక ఈ లేఖ వ్రాయాలని పించింది. శ్రీ రేలంగి వెంకట్రామయ్య గారికి పద్మశ్రీ యిచ్చినంత మాత్రాన పద్మశ్రీ బిరుదులను రేషన్ కార్డులతో పోల్చటం సమంజసంగాలేదు. శ్రీ శెట్టిపల్లి కృష్ణమూర్తిగారు రేలంగిని విమర్శిస్తూ ఆయన స్వంత డబ్బా వాయించుకొంటు న్నారు అని అన్నారు. మరి ఈ మధ్య శ్రీరామారావుగారు ప్రపంచంలో కెల్లా ఘనకార్యం చేశాము. దానికి గుర్తింపూ ప్రతిఫలమూ లేదు అని వాపోయారు. ఇంతకీ అదేమిటంటే ఆయన ద్విపాత్రాభి నయం చేసి దర్శకత్వం వహించారు. శ్రీ కృష్ణమూర్తి వ్రాసినట్లే ఒకరి గొప్ప తనాన్ని యింకొకరు గ్రహించి నలుగురికి ప్రచారం చేస్తే వినేవారికీ చదివేవారికీ కూడా ఓ విధమైన సదభిప్రాయం ఏర్పడు తుంది. నిజం చెప్పాలంటే శ్రీ రేలంగి చేసినటువంటి హాస్యము యింకే నటుడూ చెయ్యలేదు. అందుకే శ్రీ రేలంగిగారికి హాస్య నటబ్రహ్మ, హాస్య నటచక్రవర్తి బిరుదులు యివ్వబడ్డాయి అది గుర్తించే ఆయనకు పద్మశ్రీ యిచ్చారు. అంతేకాని ఒక్క రేలంగిగారికి పద్మశ్రీ యిచ్చినంత మాత్రాన పద్మశ్రీలు రేషన్ కార్డులు కావని గుర్తించ గోర్తాము. ఈ లేఖను సవిన యంగా అర్థం చేసుకొమ్మని ప్రార్థిస్తు న్నాను.

మండలీక గోపాలకృష్ణమూర్తి,
విశాఖపట్టణం-4.

జనం మారారు నిర్మాతలే మారాలి!

మన తెలుగు చిత్రపరిశ్రమలో అనుభ వజ్ఞులగు నటీ నటులు కవులు గాయ కులు దర్శకులు సంగీత దర్శకులు నృత్య దర్శకులు తదితర సాంకేతిక నిపుణులు అసంఖ్యాకంగా వున్ననూ 'నానాటికీ తీసికట్టు నాగంభట్టు' అను నానుడి మాదిరిగా మనమూ మన పరి శ్రమా సృజనాత్మకంగా రాను రాను మరీ వెనుకబడి పోతున్నాము.

ఇందుకు బాధ్యులనదగువారిలో ముఖ్య ముగా పేర్కొనవలసినవారు మన నిర్మా తలు. వీరి మనోభిప్రాయములేమిటో మనకేమాత్రం అవగతము గావు. నేటి మన చిత్రనిర్మాణం కేవలం 'వ్యాపార దృష్టి' మీదనే జరుగుచున్నది గాని 'కళ' అను పదం రాను రాను మచ్చుకకైనా కనుపించకుండా పోతున్నది. అందు బాటులోవున్న కవులను, నటీ నటులను, గాయకులను, దర్శకులను, సంగీత నృత్య దర్శకులను, తదితర సాంకేతిక ప్రముఖు లను వినియోగించుకొనక, మార్కెట్టులో క్రొత్త విజయవంతమైన చిత్రంలో పాల్గొ నిన 'అగ్రశ్రేణి' కళాకారుల కోసం పరుగులెత్తుచున్నారు వారు తమకు తీరు బడులు లేవన్ననూ, బ్రతిమిలాడి మొహ మాట పెట్టి, లేదా అడిగినంతా ప్రతిఫలం ముట్టజెప్పుతామని ఆశ పెట్టి ఆ 'అగ్ర శ్రేణి' కళాకారులనే తమ చిత్రాలలో ఉపయోగించుకొనుచున్నారు. అందువల్ల వారు ఆశించిన దానికన్నా అధిక మొత్తా లతో గల్లాపెట్టెలు గలగలా నిండిపోతా యని భ్రమ పడుతున్నారే గాని, మన నిర్మాతలు ఈ విషయమై లోతుగా ఆలో చించలేక పోతున్నారు. నిజంగా ఏ ఒక్క నిర్మాత ఐనా ఈ విషయాన్ని గుర్తించి ఏమాత్రం కాస్త దీర్ఘంగా ఆలోచించినా పొరబాటున గూడా 'అగ్రశ్రేణి కళా కారుల' వైపు పరుగులు దీయడు.

ఎంతటి గొప్ప 'అగ్రశ్రేణి' కళాకారు డైనా, ఒక్కసారిగా తన ప్రతిభా విశేషా లను పది చిత్రములలో పది రకములుగా, ప్రదర్శించ లేడు. అసలు చిత్రపరిశ్రమ అంతా 'మేధస్సు'పై ఆధారపడి వున్నది. ఆ 'మేధస్సు' బాగా పని చేయాలంటే, దానికి కావలసినంత కాలపరిమితి కావాలి. అలా అతి జాగ్రత్తగా ప్రేక్షకాభిరుచిని ఎప్పటికప్పుడు వేయి కళ్ళతో కనిపెడుతూ చిత్రాలను నిర్మించితే ఆ చిత్రనిర్మాతా ఆ చిత్రంలో పాల్గొనిన కళాకారులు చిర కాలాలపాటు పచ్చగా పరిశ్రమలో ప్రకా శించ గలుగుతారు. లేక అశ్రద్ధ చూపుతే అథఃపాతాళానికి ఆనవాలు లేకుండా అణగి పోతారు. చిత్ర పరిశ్రమకు మూలం ప్రేక్షకలోకమని పరిశ్రమలోని ప్రతి ఒక్కరూ బాగా గుర్తించాలి. అంతే గాదు-ప్రేక్షకలోకం రాను రాను మరీ విజ్ఞానవంతమవుతున్నదనీ, అగ్రశ్రేణి కళాకారులుండి నాలుగయిదు అసభ్యకర నృత్య సన్నివేశాలున్న చిత్రాలు అఖండ విజయవంతాలయ్యే రోజులు అంతరిం చాయి అని మన నిర్మాతలు ముందు ముఖ్యంగా గుర్తించాలి. నేటి ప్రేక్షక లోకాభిరుచికి జెమినీవారి "మనుషులు మారాలి" చిత్రరాజము యొక్క విజయ పరంపరయే ప్రబల తార్కాణం. ఆ చిత్రంలో 'అగ్రశ్రేణి' కళాకారులెవ్వరూ లేరు. అసభ్య, అసందర్భ నృత్య ప్రద ర్శనలేవీ లేవు. అయినా ఆ చిత్రం పొంది నంత జనాదరణా చేసుకున్న డబ్బూ, మరి ఏ యితర చిత్రాలకూ లభించలేదు. ఈవిషయంలో జెమినీ సంస్థాధిపతుల నెంతైనా అభినందించి తీరాలి. సినిమాలు చూచే 'మనుషులు మారారు'; ఇక సిని మాలు తయారుచేసే పరిశ్రమలోని ప్రము ఖులే మారాలి:....గొప్ప, చిన్న అను తారతమ్యాలను విడనాడి, అందుబాటులోని అనుభవజ్ఞులైన కళాకారులందరికీ అవకా శాలు కల్పించుతూ, అన్ని విషయాలలోను అమిత శ్రద్ధాసక్తులతో యోచించి చిత్ర నిర్మాణం సాగించాలి....అప్పుడే మనం, మన పరిశ్రమలో ఏమయినా అభివృద్ధిని గాంచగలిగేది.

ఎస్. వి. ఎస్. శాస్త్రి, గుంటూరు-4.


(11 వ పేజీ తరువాయి)

కావని గ్రహిస్తే మంచిది. ఐనా రైతులు పేడను చేతితో తాకటం, పంటలను పండించటానికి-అంటే ఒక సత్కార్యం కోసం అదే పేడను పనీ పాటలు లేక వీధులవెంట తిరుగుతూ అతి శ్రద్ధతో పోస్టర్ల కోసం ఉపయోగించటం ఎంత గొప్పతనముందో? అలాంటి సోమరిపోతు లను దేశానికి వెన్నెముక లాంటి రైతు సోదరులతో పోల్చటంలో తమ మేధా శక్తి ఎంత గొప్పగా ఉపయోగించారో సోదరులు నారాయణరావు అర్థం చేసుకో గలరనుకుంటున్నాం.

అంతేగాక-వారు పేడలో పురుగులుండ నటం చాలా వింతైన విషయం.... సూర్యుడు పశ్చిమాన ఉదయిస్తాడనటంలో ఎంత అర్థముంటుందో పేడలో పురుగు లుండవనటంలో కూడా అంతే అర్థముం టుందనుకుంటున్నాం.

మరొక విషయమేమిటంటే నట సామ్రాట్ గారూ పూర్వం రాముడు కృష్ణుడు లాంటి దేవుళ్ళ వేషాలు వేశారు. నిజమే, కాని అప్పుడు పోస్టర్లపై పేడ వేయబడేది కాదు అలాంటి తెలివితేటలు అప్పుడు ప్రజలలో పుట్టలేదు. ఇప్పుడు ఏ యన్. ఆర్. గారు దేవుళ్ళ వేషాలు వేయటం లేదు. కాని యిప్పుడు వద్దన్నా పోస్టర్లపై పేడ పడుతోంది. అమెరికన్లు వైజ్ఞానికంగా చంద్రమండలంలో కాలు పెట్టగలిగేంత అభివృద్ధిని సాధిస్తే, మన వాళ్ళు నైతికంగా పోస్టర్లపై పేడ కొట్టి, చిత్రనిర్మాతలకు పంపిణీదారులకు లక్షల్లో ఆర్థిక నష్టాన్ని కూర్చగలిగేంత అభివృద్ధిని సాధించారు.

ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని దేవతల మీదుండే ప్రేమాభిమానాలను కొద్దిగానైనా ఆ పాత్రధారులపై ఉంచటం లేదే అని నాగేశ్వరరావుగారు బాధ పడ్డారే గానీ. నిజానికి ఆయన తన పోస్టర్లమీద గానీ ఇతరుల పోస్టర్లమీద గానీ పేడ వేయమని ఎవరినీ ప్రోత్సహించలేదు.



ఆంధ్ర రాజధానిలో తెలుగు ఫిలిం పరిశ్రమకు 1969 మంచీ పునాదులు తవ్వుతూనే వున్నారు. గోతులు తవ్వితే భవనాలూ స్టూడియోలూ కనబడవు మూడేళ్ళకు ముందు విడుదలైన చిత్రాలకు కూడా యింతవరకూ సబ్సిడీలు లేవు! ఏమంటారు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి? అభివృద్ధేనంటారా?

పోస్టర్లపై పేడ వేసేవారు దురభిమాను లనబడతారు గానీ అభిమానులనబడరు అయినా మాకు తెలిసినంతలో సంఘాల వారెవరూ అలాంటి నీచ పనులుచేసి తమ సంఘాలకు కళంకాన్నాపాదించుకుంటా రనుకోము. అలాంటి సంఘాలు వుంటే వాటిని ఏ నటులూ ఏ విధంగానూ ప్రోత్స హించరు. వీలయినంతవరకు పేడ వేసే దురభిమానులను సంఘాలవారు కూడా నిష్పక్షపాతంగా విమర్శిస్తారు సాధ్య మైనంతవరకు అలాంటి నీచపు పనులను నిరోధిస్తారు. చెడు ఎవరు చేసినా ఒక్కటే!....

వి. వి. ఎస్. శాస్త్రి-కె. ఏస్. రావు,
ఏ. యన్. ఆర్. కల్చరల్ అసోసియేషన్
ఖమ్మం.

ఎడిటర్స్ మెయిల్

(ఎవర్నీ నొప్పించడం మా అభిమతం కాదు. రంజనకూ, సమాచారానికి మాత్రమే —ఎడిటర్)

కె. ఎస్ రావు-రాజోలు.

ప్ర: కాంతారావు జానపదాలు ఎక్కువగా నష్టపోక పోవడానికి కారణం?

జ: కథల్లో యింటర్‌ఫీర్ కాకపోవడం-సిలన్ ఎఫ్. ఎమ్. ఎస్ దక్షిణాఫ్రికా మొదలైన దేశాల్లో ఆయనకే ఎక్కువ మార్కెట్ వేల్యూవుండడం.

ప్ర: కాంతారావు సాంఘికం తీస్తున్నారట. రాణిస్తుందంటారా?

జ: కథలో వెరైటీవుంది జానపదాల పోకడలూ ఆవటనా మరిచిపో గలిగితే-తప్పకుండా రాణిస్తుంది. చూద్దాం. కొంత రెండకు?

ఎస్. ఆర్. స్వామి-రాజమండ్రి

ప్ర: విజయలలితను గురించి అడిగితే వాళ్ళ అక్క విజయను గురించి జవాబిస్తారు. కారణం?

జ: మీరు విజయలలిత పేరు ఎత్తగానే నాకు వాళ్ళక్కే కళ్ళల్లో మెదుల్తుంది. ఏం చెయ్యను. అది నా తప్పా?

ఎ. సీతారామ్-తణుకు.

ప్ర: కృష్ణకుమారి కన్నీరు పెట్టుకుందంటే జాలి కలగలేదు మీకు?

జ: పాపంపామై కరుస్తుంది ఎవరైనా. జాలెందుకు? క్లియోపాత్రాను కరిస్తే జాలేసిందా?

ప్ర: కృష్ణకుమారి చాప్టర్ క్లోజ్ అయిపోయినట్టేనా?.......

జ: అది ఆమెను అడగండి. ప్రయత్నాలు చేస్తున్నది ఆవిడ. నేను కాదు?

ప్ర: కృష్ణ గురించీ విజయనిర్మల్ని గురించీ గగ్గోలుగా వుంది. ఇప్పు డేమంటారు?

జ: ఎందుకు? యిన్నాళ్ల కలిసుండడం యిష్టంలేకనా?

పి. డి. రావు-కాటిపాక.

ప్ర: భానుమతి అంటే మీకు చాలా యిష్టం. మీలాగే పొగరుబోతు అని విన్నాను. నిజమేనా?

జ: మీ భాష కటువుగావున్నా భావం బాగుంది. పైకి అలా కనిపించేవాళ్ళలో ఎంత హృదయం ఎంత నిష్కామబుద్ధి వుంటాయో జీవితాన్ని తరచి చూచిన వాళ్ళందరూ గ్రహించగలరు. మీ కాంప్లిమెంటుకి థ్యాంక్స్?

ప్ర: భానుమతిగార్ని చూడాలనివుంది. మీరు వ్రాసినట్లుగా మద్రాసు వచ్చినప్పుడు చూపిస్తారా?


జ: చూడలేదా యింతవరకూ? చూడక పోతే పొగురు అని ఎలా అనగలిగారు? అందుకే సినిమావాళ్ళని గురించి విన్నవన్నీ నమ్మద్దంటాను నేను. మంచివాళ్లు చెడుగాను చెడ్డవాళ్ళు చాలామంచి వాళ్ళుగాను లోకంచేత గుర్తింపబడే మనుష్యులున్న పరిశ్రమ యిది?

కె. హెచ్. ఆర్-తిరుపతి.

ప్ర: తన అభిమాన సంఘాల్ని విమర్శిస్తూ తనమ తానే దెబ్బ తీసుకుంటున్నారు శ్రీ నాగేశ్వరరావు. మీ వ్యాఖ్య?

జ: సంఘాల్ని విమర్శించడం లేదాయన. సద్వాతావరణాన్ని కోరుతున్నారు అదీగాక ఆయన యింత రజతోత్సవ వటుడైంది కేవలం యీ అభిమాన సంఘాల వల్ల కాదు. ఆంధ్ర ప్రజాకోటి మొత్తం చూపిన అభిమాన పరంపరలవల్ల?

ప్ర: శ్రీ నాగేశ్వరరావులాగే శ్రీ రామారావు కూడా అభిమాన సంఘాలను హెచ్చరించ రెందువల్ల?



ఎడిటర్స్ మెయిల్

జ: ఆ యన కు అభిమానసంఘాల ప్రోత్సాహం బలం బాగా అవసరం కావచ్చు!

ఎమ్. ఎన్. రావు-సామర్లకోట.

ప్ర: ''మొల్ల'' గా వాణిశ్రీ కంటే జమున నటిస్తే చిత్రం యింకా బాగుండే దంటాను. ఏమంటారు?

జ: చూడనిదే (యింకా విడుదలే కాలేదు) యింత అభిప్రాయం ఎలా యివ్వెయ్యగలిగారో? వాణిశ్రీ ఎంత చేసిందన్నది వేరే ప్రశ్నగాని జమున చేసి వుంటే మరి జమునే కనిపించి వుండేది మొల్లను మింగేసి! జమున ముఖార విందంలో యీక నమ్రతా ప్రేమార్ద్ర దృష్టి కనబడతాయనుకోను.

ఎస్. ఎస్. మూర్తి-వరసాపురం.

ప్ర: కాంచన శారదలలో మీరు కాంచననే లైక్ చేస్తానన్నారు! శారద ఊర్వశి అవార్డుకు అర్హత గలిగిన మహా నటి. మీ జేస్టుకు ఏమనాలి?

జ: నేను నటన విషయంలో అమాట అనలేదు. నటిగా శారదదే పైచెయ్యి. నేనిచ్చిన జవాబు కాంచన గేదెజిన్నులాటి మెత్తదనాల మీద మాత్రమే. మీకా టేస్టు లేకపోతేనేనేం చెయ్యగల్ను చెప్పండి!

ప్ర: శారద కంటే తనే గొప్ప అని ప్రాయించుకుందుకు కాంచన మీకు ఏం ముట్టజెప్పింది?

జ: పాపం—నన్నా మె ఎరగదు. ఇంతవరకూ చూడలేదు!

టి. సత్యవతి-తణుకు.

ప్ర: ఎడిటర్‌జీ!....పిల్లలా?

జ: ....వున్నారు! కాని యిప్పుడు పెళ్ళడం లేదు!

(8 వ పేజీ తరువాయి)

తెచ్చావా నన్ను?'' అందావిడ! అంతే... పాపం క్షణంలో ఒళ్ళంతా చెమట్లు పట్టి "అయ్య బాబోయ్!" అని వెర్రికేక పెట్టి ఒక పెళ్ళి పందిట్లోకి పరుగుతీశాడు. ఆ పందిరే రామకృష్ణ వెళ్లవలసిన చోటు. ఏరిగిన వాళ్లందరూ కంగారుగా అడిగారు ఏమిటని! నలుగురూ కలిసి కారు దగ్గిరకొచ్చారు. కార్లో ఆ అమ్మాయి లేదు! అంతే కథ. మద్రాసులో యిప్పుడు జరుగుతున్న కథల్లో యిదొకటి.

(8 వ పేజీ తరువాయి)

''బాబోయ్! యివన్నీ నావి కావు. నేను చెబుతున్నవి కావు. నానను కునేరు గనుక. మా గురువుగారు మునిమాణిక్యంగారు యిలా చెప్పే వారనిచెబుతున్నాను అన్నారు కాగడా శర్మ ప్రవేశించి నవ్వడం చూసి. అంతా గొల్లుమన్నారు.

ప్ర: హరనాథ్ ఎలా వున్నాడు?

జ: బా గు న్నా డు....మా నేశా ము పూర్తిగా అన్నాడు మళ్ళా మొన్న కని కవిపించి!

ఎస్. వి. రెడ్డి-రామచంద్రపురం.

ప్ర: వచ్చే ఎన్నికల్లో ఎవరు గెలుస్తారు?

జ: నేను—ఓటే వేస్తే!

ఎస్. ఎస్. శర్మ-అమలాపురం.

ప్ర: స్వతంత్రం వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వాలు సాధించిన ఘనకార్యాలు ఏమిటి?

జ: మైళ్ళను కిలో మీటర్లుగా మార్చింది. అణాలు పైసలుగా మార్చింది. ఇంక మిగిలిందొక్కటే—రాజధాని—ఢిల్లీ నుంచి దేవగిరికి మార్చాలి. కంగారు పడకండి. మారుతుంది.

వి. వి. కె. శర్మ-తెనాలి.

ప్ర: ఇందిరాగాంధీ సోషలిజం మీద మీ అభిప్రాయం?

జ: అదో అజాగళ స్తనం. పాలు రావక్కడ!

ఎమ్. ఎన్. రావు-భీమవరం.

ప్ర: మీనాకుమారి (తెలుగు)పై మీ అభిప్రాయం?

జ: ''మనోరమ''లో మొదట వేషం వేసింది. అది ఏర్పాటు చేసి మేకప్ చేయించి పంపించాను. అదే మన పొరబాటు! ఆ తర్వాత నాకు కనుపించనే లేదు!

ప్ర: నాకు మీనాకుమార్ని చేసుకోవాలని వుంది. ఆమె యిష్టపడుతుందా?

జ: నాకు తెలిసినంతవరకూ పదేళ్ళకు ముందు ఆమెకో భర్త వున్నాడు!

ఎస్. సుబ్బారావు-ఆకివీడు.

ప్ర: నాగేశ్వర్రావు రామారావుల్లాగ యిప్పుడు వస్తున్న హీరోలు పైకి రాకపోవడానికి కారణాలు?

జ: ఈ సంచికలోనే శ్రీ ఆత్రేయ వ్రాశారు. మీ ప్రశ్నకు జవాబు. దద వ.డి. నేనూ ఏకీభవిస్తున్నాను ఆయనతో. కేవలం ఆయన చెప్పిన కారణాలే కాదు-ఈ కొత్త హీరోల క్రమశిక్షణా రాహిత్యం కూడా ఒక కారణమే.

వి. ఎన్. శివరాం-నెలూరు.

ప్ర: అభిమానం దురభిమానంలేకుండా ఎవరి చిత్రాలకైనా సరే నిష్పాక్షికంగా సమీక్షలు వ్రాస్తారు మీరు. తల్లా పెళ్ళామా చిత్రంపై వ్రాయకపోవడానికి కారణం? శ్రీ రామారావుగారిపై ఏర్పడ్డ బాధే కారణమా?

జ: ఆయనపై నాకే బాధాలేదు. దురభిప్రాయం అంతకన్నా లేదు. ఆ చిత్రానికి నన్ను పిలవలేదు. అదే కారణంగా నేను బయట వాళ్లు వెళ్ళి కూడా చూడలేదు.

ప్ర: శ్రీ నాగేశ్వరరావు పన్నానాల్ని గురించి గొప్ప గొప్పగా వ్రాసేస్తున్నారు కాగడాలో. శ్రీ రామారావు వూసైనా లేదు. ఏమనుకోవాలి?

జ: ఆ వూసు కూడా గొప్పగానే వ్రాసేస్తాం. జరిపించండి!

ఏజంట్లు గమనించాలి

1 వ తేదీ సంచికకు ముందు నెల 20 తేదీ లోగానూ 15 వ తేదీ సంచికకు 5 వ తేదీ లోగానూ ఏజంట్ల పైకం చేరా). ముద్రణ ప్రారంభమైన తర్వాత వచ్చే ఆర్డర్లకు కాపీలు సర్దుబాటు కాక ఆ సంచిక పంపలేకపోవడం జరగవచ్చు. ఏజంట్లు ముఖ్యంగా గమనించవలసిన విషయమిది. ఈ కారణంగానే యీ సంచిక ''కాగడా'' కొందరికి పంపడం జరగలేదు.

ఇక ముందు చెక్కులు స్వీకరించము. డ్రాఫ్టు రూపంగా గాని, M. O. గా గాని పైకం పంపాలి. M. O. చేసినప్పుడు కొంతమంది M. O. ఫారం మీద తమ అడ్రస్సులు వ్రాయడం మరిచిపోతున్నారు తర్వాత ఆ M. O. ఎవరు పంపిందో తెలియక తికమక పడవలసి వస్తోంది. అలాటి M. O. లు రెండు మూడు యిప్పటికే వున్నాయి. సదరు ఏజంట్లు ఎంత పంపిందీ వ్రాస్తూ వివరం వ్రాస్తే వారికి కాపీలు పంపగలము. లేదా మమ్మల్ని నిందించి ప్రయోజనం లేదు. కొంతమంది ఏజంట్లు డిపాజిట్ పంపి చేరిన కాపీలకు వెంటనే పైకం పంపడం లేదు. డిపాజిట్‌కు సరిపడే కాపీలు పంపించేసి వెంటనే అలాటివారి ఏజన్సీలను రద్దుపరిచి వేరే వారికి యివ్వవలసి వస్తుంది ప్రతి ఏజంటూ గమనించి డిపాజిట్ జోలికి పోకుండా ఎప్పటి పైకం అప్పుడు పంపిస్తూ వుండాలి.

''కాపీలు పంపడి. చేరగానే పైకం పంపిస్తాము' అని కొందరూ ''V P. గా పంపండి విడిపించుకుంటాము'' అని కొందరూ కొత్తవారు వ్రాస్తున్నారు. ఏ పరిస్థితులలోనూ పైకం చేరనిదే కాపీలు పంపడం జరగదు. అలాగే V. P. లుగా పంపే పద్ధతి కూడా లేదు. ఈ విషయంలో అనవసర ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబోమనీ పైకంతో అర్డరు పంపితేనే కాపీలు పంపుతామనీ కొత్త ఏజంట్లు గమనించ ప్రార్ధన.

ఏజంట్లు లేని ప్రాంతాలలో కొత్తవారు కాపీ 1 కి 50 పైసలు చొప్పున డిపాజిట్ పంపితే ఏజన్సీ ఖాయపర్చి కాపీలు పంపగలం. ఉత్తర ప్రత్యుత్తరాలు అనవసరం.

—సర్క్యులేషన్ మేనేజర్ ''కాగడా''

పాఠకులు

''కాగడా'' సం॥ చందా 10 రూ॥లు. అర్ధ సం॥నికి 5 రూ॥లు. అంతకు తక్కువ స్వీకరించము.

నిష్పాక్షికమైన సమీక్షలూ విమర్శలూ రచనలూ ఆహ్వానిస్తున్నాము. అక్షరాలు విడి విడిగా పంక్తికీ పంక్తికీ దూరం వుండేలా కాగితానికి ఒకవైపే వ్రాసి పంపాలి. తిట్టుపదజాలం వాడితే అవి వెంటనే బుట్టలోకి పోతుంది!

—ఎడిటర్ ''కాగడా''

KAGADA – 13, SIVAJI ST, MADRAS-17

టి. కోటీశ్వర్రావు-విజయవాడ

ప్ర: ఎడిటర్‌జీ! మీ జర్నలిష్టులలో జర్నలిష్టుల కీచులాటలు ఎలా వున్నాయి?

జ: ఏమీ లేవు. అందరం కలిసే తిరుగుతున్నాం. కలిసే కాఫీలూ అవీ త్రాగుతున్నాం. అవసరాలకూ అటూ యిటూ దూకడం తప్పితే పాపం-కల్మషం ఎవరిలోనూ వుండదు.

ప్ర: "మళ్ళీపెళ్ళి'' చూశారా?

జ: చూశాను. నేనూ వై. వి రావు. ఏకామేశ్వర్రావు. రాఘవ, మోహన్ కుమార్ అందరం కలిసే వెళ్ళాం వధూవరులతో కొందరు!

ప్ర: కృష్ణ-విజయనిర్మలల నటనపై మీ వ్యాఖ్య?

జ: మామూలుగానే చేశారనివిన్నాను. నేనైతే ఆ చిత్రం చూడలేదు! ఏం ఎలా వుంది?

బి. హెచ్. సుబ్రహ్మణ్యం-రాజమండ్రి.

ప్ర: 'కాగడా' లో మీకేం మిగులుతుంది?

జ: కష్టం!

ప్ర: మీరూ ఒక సెక్సు పత్రిక పెడితే బాగా ఆర్జించవచ్చుగా?

జ: పెడుతున్నాను. సెక్సు పత్రికే పెడుతున్నాను. కాని బూతు పత్రిక మాత్రం కాదు! చదువుతారా?

ప్ర: 'కాగడా' దిన పత్రిక చెయ్యాలి. నిజంగా అడుగుతున్నాను. ఎంత ఆర్థిక స్థితి వుండాలి?

జ: బ్రహ్మాండమైన ప్రెస్సు కాక కనీసం రెండు లక్షలు చూడండి. రోజుకి 8 లక్షల కాపీలు అమ్మిస్తాను తెలుగు దేశంలో. మనకు రీడర్ షిప్ లేదను కోవడం పొరబాటు. కావలసిన సరుకివ్వగల ఎడిటరూ దమ్మూ వుంటే మనకూ లక్షలాది రీడర్స్ వున్నారు.

ఎస్. శ్రీనివాస్-కాకినాడ.

ప్ర: కాంచనను చూడాలని వుంది....?

జ: ముందు నాకు కనిపించనివ్వండి. తర్వాత చూద్దాం....!

"ముగిసిపోయింది మా జీవితం" అన్నట్టుగా వుంది పద్మశ్రీలిచ్చి యీ దుప్పట్లు కప్పడం

ఫిలిం ఛాంబర్ సత్కార సభలో కన్నదాసన్ కరుణానిధులహాస్యరసమయ ప్రసంగాలు!

పద్మశ్రీ ఎవార్డునందుకున్నవారికీ ఉత్తమ చిత్ర నిర్మాతలుగా ఎవార్డునందుకున్నవారికీ తక్కిన ఎవార్డు విన్నర్సుకూ యిటీవల దక్షిణభారత ఫిలిం వాణిజ్యమండలి వారు తమ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా సన్మానం జరిపారు

సన్మాన సందర్భంగా కవి కన్నదాసన్ హాస్యరసమయ ప్రసంగం ఒక గంటసేపు సభ్యుల్ని కడుపుబ్బ నవ్వుల్లో ముంచెత్తితే దానికి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి జవాబు మరోగంట నవ్వుల వర్షంలో ముంచి తేల్చింది. దాదాపు ఒక దశాబ్దం తర్వాత యిలాటి చక్కని చమత్కారాలతోనూ విసుర్లతోనూ కూడిన ప్రసంగాలు విన్నామా అనిపించింది సభ్యులకు. పరస్పర విద్వేషాలతోనూ విమర్శల్ని తట్టుకోలేని వ్యక్తుల నీచ వాతావరణంతోనూ విండిపోయిన ఫిలిం పరిశ్రమకు ఆనాడు దాదాపు సంస్కారాల విందు అనవచ్చు ఆ సభ.

ఈ ఎవార్డుల వల్లా బిరుదుల వల్లా ఉత్తమ చిత్రాలకూ ఉత్తమ విలువలకూ ఇచ్చే బహుమానాలవల్లా ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు ఉత్తమలిరిక్ రైటర్‌గా ఎవార్డునందుకున్న కణ్ణదాసన్.

బహుమానంగా ప్రభుత్వం ఒక నగిషీ చిప్ప (ప్లేటు) యిచ్చిందనీ అదుక్కుందుకు కూడా ఆ చిన్న చిప్ప బహుమానం పొందినవారికి ఏ విధంగానూ ఉపయోగపడదనీ పై సంవత్సరాలలోనైనా ముఖ్యమంత్రి కలిగించుకుని కాస్త పెద్ద చిప్పలు ఏర్పాటు చేయిస్తే బాగుంటుందనీ చమత్కరించారు.

బహుమతి గ్రహీతలకూ ఎవార్డు విన్నర్సుకూ ముఖ్యమంత్రిచేత శాలువాలు కప్పించడాన్ని గురించి చమత్కరిస్తూ శ్రీ కణ్ణదాసన్ "మనిషిని మోసేసేటప్పుడు ఇలాగే దుప్పటీ కప్పేస్తారు. అలాగేమాకూ యీ దుప్పట్లు కప్పేస్తున్నారు. మేము బపోయామనీ-మా చరిత్ర ముగిసిపోయిందనీనా? మేము మంచి విలువల్ని చూపిస్తే ప్రోత్సహించి మరో నాలుగేళ్లు ముందుకు నడపాలి గాని "నీ పని అయిపోయింది" అన్నట్టుగా యీ దుప్పట్లు కప్పెయ్యడం ఏమిటి?" అన్నారు హాలు దద్దరిల్లిపోయే హర్షధ్వానాల మధ్య. వేదిక మీద పద్మశ్రీ బిరుదాంకితులు అనేకులతో బాటు శ్రీ రేలంగి శ్రీ ఘంటసాల కూడా వున్నారు. పద్మశ్రీ ఎవార్డులను గురించి చమత్కరిస్తూ ఆయన అన్నీ ఉడిగిపోయి వయస్సు మళ్లిపోయినవారికి యీ ఎవార్డు లివ్వడంలో ప్రయోజనం ఏమిటో అర్థం కావడం లేదు. అదే ఏ వయస్సులో వున్న కళాకారులకు యిచ్చినా ఆ ఎవార్డుతో మరి కొంచెం మార్కెట్ పెంచుకుని ముందుకు వెళ్లగలరు ఇప్పుడేం ఉపయోగించుకోగలరని యీ ఎవార్డులు! అన్నారు పనిలో పనిగా ముఖ్యమంత్రి గారి (మద్రాసు) ప్రభుత్వాలు గాని విమర్శల్ని సహృదయంతో స్వీకరించడం సన్నగిల్లిపోయిందనీ సంస్కారం లోపిస్తోందనీ చమత్కరించారు. శ్రీ కణ్ణదాసన్ డి. ఎం. కె. కు పరిపూర్ణ ప్రతిద్వంద్వి. కాంగ్రెస్ నాయకుడు. కనుక ఈ చెణుకులు ముఖ్యమంత్రి మీద బాగా వదిలారని సభికులు చప్పట్లు కొట్టి ఆనందించారు. పద్మశ్రీ ఎవార్డు విన్నర్స్‌లో తమిళ నటుడు శ్రీ జెమినీ గణేశన్ ఒకరు మహానటి - గాయని పద్మశ్రీ ఎవార్డు విన్నరూ శ్రీమతి కె. బి. సుందరాంబాళ్ ప్రసంగం మరీ చమత్కారంగా శ్లేషగా వుండడంతో హర్షధ్వానాలు మరీ మిన్నుముట్టాయి

నాట్యం చూడాలంటే కుమారి కమలదే చూడాలనీ (కుమారి కమల కూడా వేదిక మీదే వుంది) అలాగే నటుడు అని చెప్పడానికి "తంబి గణేశన్‌కే" అర్హత వుందనీ అన్నారు ఆమె. ఐతే గణేశన్‌లు అనేవాళ్ళు ఎంతోమంది వున్నారనీ తను మాట్లాడుతున్నది కేవలం "శివాజీ" గురించేననీ ఆమె అనడంతో సభ హర్షధ్వానాలతో నవ్వులతో మారుమ్రోగిపోయింది. (శివాజీకూడా సభలో ఉన్నారు)

శ్రీ కణ్ణదాసన్ చమత్కారాలకూ విసుర్లకూ నవ్వుతూనే శ్రీ కరుణానిధి అంతకంటే చమత్కారంగా జవాబిచ్చారు ఈ ఎవార్డులు కేంద్రప్రభుత్వం యిస్తున్నదనీ కేంద్రంలోకి తాము రాగలిగిననాడు తప్పకుండా శ్రీ కణ్ణదాసన్ సలహాను స్వీకరిస్తామనీ (పెద్ద చిప్ప యివ్వడం) అన్నారాయన. ఇంక విమర్శలు సర్వసహజం అనీ వాటిని సంస్కారంతోనే తీసుకుంటున్నామనీ వివరిస్తూ శ్రీ కరుణానిధి కణ్ణదాసన్‌కు ఒక కథ చెప్పి ఓదార్చడంతో సభ గొల్లున నవ్వింది. ఆ కథ ఏమిటంటే శ్రీ కరుణానిధి ప్రభుత్వంలోకి రాకముందు ఒక డి. ఎం. కె. ఆందోళన సందర్భంగా పోలీసు అధికారులచేత అరెస్టు కాబడి తిరుచ్చి జైలుకు కొనిపోబడుతున్నారట. ఆ తీసుకువెళ్లే సందర్భంలో ఆయన ముందు కార్లో వెడుతున్న శ్రీమతి కె. బి. సుందరాంబాళ్‌ను చూశారట. పోలీసు అధికారుల అనుమతితో ఆయన ఆమె దగ్గరకు వెళ్ళి నమస్కరించారట ఆమె నాయనా కుశలమా! అంటూ చాలా అభివృద్ధిలోకి వస్తావు అని ఆశీర్వదించిందట. ఇది జరిగిన కొన్నేళ్ళకు తను ముఖ్యమంత్రి అయిన తర్వాత అదే తిరుచ్చి నగరంలో తిరిగి ఆవిడ తారసపడిందట. బ్రహ్మాండమయిన పోలీసు బందోబస్తు మధ్య శ్రీ కరుణానిధి తిరిగి ఆమె వద్దకు వెళ్ళి "అమ్మా! నేను కరుణానిధిని" అని నమస్కరించారట. దానికామె "నాయనా! చూశావా—ఎంతలో ఎంత మార్పో? ఆనాడు నిన్ను జైలుకు తీసుకుపోయినవాళ్లే నేడు నీకు బందోబస్తుగా గౌరవిస్తున్నారు. ఇదీ లోకం;" అంటూ ఆశీర్వదించిందట. వేదిక మీదవున్న శ్రీమతి కె. బి. సుందరాంబాళ్‌తో సహా సభ సమస్తం నవ్వుతుండగా శ్రీ కరుణానిధి ఈ కథ చెబుతూ "ఏదీ శాశ్వతమని నేను నమ్మను. రేపు కాంగ్రెస్ పైన వుండచ్చు మేము వెనుకబడవచ్చు. అందుచేత కణ్ణదాసన్‌గార్ని ఆ చింతన అలవర్చుకోవలసిందిగా కోరుతున్నాను" అన్నారు.

మద్రాసులో రాష్ట్రంలో లక్షరవై వేల మూల్యంతో నిర్మించగలిగిన సెమీ పెర్మనెంట్ థియేటర్ల నిర్మాణానికి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రిని అభినందిస్తూ ఒక సెమీ పెర్మనెంట్ థియేటరు నమూనాను ఆయనకు బహుమానం యిచ్చారు ఛాంబర్‌వారు.

"మా పని అయిపోయింది—మాకు దుప్పటి కప్పేశారు" అని చమత్కరించి కణ్ణదాసన్ కూర్చోగానే నటుడు శ్రీ ఎన్. టి. రామారావు ప్రసంగానికి లేచి "యీ రోజు చాలా మంచిరోజు" అనగానే మరోసారి సభ చప్పట్లతో గొల్లుమంది.

సభా ప్రారంభానికి ముందు అల్పాహార విందు ఏర్పాటు చేశారు ఛాంబర్‌వారు.

సిగ్గు లేదు!

సినిమాల్లో చచ్చిపోయింది సభ్యత
జీవిస్తుంది నేడు అసభ్యత
సినీ స్త్రీ విసర్జించింది సిగ్గును
అర్జిస్తుంది ఎంతో డబ్బును
కళ ఔన్నత్యాన్ని విస్మరించి
తారలకు పవిటలు తొలగించి
ఆలింగనాలు చేయించి దండిగా
అర్జిస్తున్నారు ప్రొడ్యూసర్లు; డైరెక్టర్లు
సెన్సారు బోర్డువారి దృశ్యాలను
సస్పెమోరని ప్రదర్శింప చేస్తున్నారు
కంచెయే చేను మేసినప్పుడు
కాపేం చేస్తాడన్నట్టు
మంచి చెడ్డలు నిర్ణయించి
ఎంచండని కమిటీ వేస్తే
ముద్దులు తెరపై చూపడం
పెద్ద తప్పు గాదని తీర్పిచ్చారు ప్రబుద్ధులు!
వాస్తవం వ్రాసే పాత్రికేయులపై
విరుచుకు పడతారు సినిమావాళ్ళు
వీళ్ళను చేయరులెక్క ప్రాతికేయులు
కత్తిలాంటి కలంతో వీరంతు తేలుస్తారు!

చందు సాంబశివరావు, గుంటూరు.

ఆఖరుపేజీ

దక్షిణాదిని దేవాలయాలెక్కువ. వారికి భక్తిప్రపత్తులెక్కువ. దేవాలయ గోపురం ఫర్లాంగు దూరంలో కనిపించినా క్షణ కాలం నిలిచి కాలిజోడు విడిచి. చెంపలు వాయించుకుని మరీ బయలు దేరతారు. "నేనేమైనా తప్పులు చేస్తే క్షమించు స్వామీ" అని దాని అర్థం. కిరస్తానీ వారిది మరొక పద్ధతి. తప్పులెన్నైనా చెయ్యవచ్చు (అని క్రీస్తు చెప్పలేదు) కాని చర్చిలో కెళ్ళి "నేనీ తప్పులు చేశాను" అని శిలువముందు మోకరించి విన్నవించు కుంటే తప్పులు క్షమించబడతాయని దాని అర్థం. మహమ్మదీయులు ఏం చేసినా అల్లా పేరుతోనే చేస్తారు. ఆయన పేరు చెప్పి చేస్తే ఏం చేసినా బాధ్యత "అల్లా" దేనని వారినమ్మకం. అందుకే వారు మళ్ళీ మళ్ళీ "అల్లా, అల్లా" అంటూ పిలుస్తూనే వుంటారు.

ఇల్లాగే అన్నిజాతుల్లోనూ. ఏన్నో రకాల దేవుళ్ళు వాళ్ళ వాళ్ళ కష్టసుఖాలను చూస్తూ ఉంటారు.... ఈ మాట అనుకో గానే నాకు దేవుడి మీద కోపం వస్తుంది 'నిజంగా చూస్తూవుంటాడా' అని. పూర్వ యుగాల్లో అవతారాలెత్తి దుష్ట శిక్షణ శిష్టరక్షణ చేసేవాడని పురాణాల్లో చదువు కున్నాం. అవిధానంకూడా చాలాపసందుగా వుండేది. మరి యీ నాటి కలిపురుషుడు (ఇంకా అవతారం ఎత్తాడో లేదో, లోకంలో పాపం పండితేగాని అవతారం దాల్చలేడేమో,) ఎక్కడున్నాడో తెలి యదు.

ఎంతోమంది బాబాలు వెలిశారు. భక్తులు వారికి భజనలూ పాదపూజలూ చేస్తూనే ఉన్నారు. ఆ "బాబాలు" మేమే కలిపురుషులమంటున్నారు. ఏమో, ఏ పుట్టలో ఏపాముందో, ఎవరికి తెలుసు, ఇంతకూ ఇన్ని అన్యాయాలూ మోసాలూ జరుగుతూఉంటే చూసేవాడికి నాకే ఎంతో బాధగా ఉండే, ఆయన చూస్తూ వుంటే ఈ అన్యాయాల్నీ మోసాల్నీ పరిహరించకుండా ఉంటాడా, మొన్ననొక స్నేహితుడు "నాయనా వెంకటేశ్వరస్వామి దర్శనం చేసుకోవాలంటే గురువారం మినహాయించి మరో రోజేదైనా వెళ్ళు"అన్నాడు. కారణ మడిగితే 'ఆ ఒక్కరోజే ఆయన కళ్ళు తెరచి చూస్తాడట. ఆ ఒక్కరోజు పోయి ఆయనకు మన మొహాలు చూపించటం దేనికి, అంటాడు,

దేముడున్నాడని చాలామంది నమ్మకం. దేముడనే వాడున్నా లేకున్నా ఉన్నాడను కుంటే నష్టం లేదని మరికొందరి గోడ మీది పిల్లివాటం,

దేముడున్నాడనుకుందాం, అనుకో గానే ఎంతోసానుభూతి, మన ముఖ్య మంత్రికన్నా ప్రధానమంత్రికన్నా. వాడి కెంతకష్టం, ఒకరాష్ట్రమా, ఒకదేశమా, పపంచమంతా తానై ఒక్కడుగా చూచు కోవాలి. మన మంత్రులకేం మహారాజులు, హంగుబలం. సంఘబలం అన్నీవుంటాయి అసలు మాటకొస్తే వ్యక్తుల విన్నపాలు వారి దరిదాపులకే చేరవు. చేరినా వారికి వినబడవు. వినబడినా వాటిని బుర్రకెక్కిం చుకోడానికి వ్యవధి చాలదు మరి వీరికే యిలా ఉంటే దేవుడి మాటేమిటి?

ఒక కుమ్మరివాడు 'ఆవ' మేసుకున్నాడు



ఏ పోజు యిస్తే ఏది కనబడి జనం ఎట్రాక్ట్ అవుతారో పూర్తిగా ఒంటబట్టిపోయింది యిప్పుడు తారలకు. మగవాణ్ణి పడగొట్టే రహస్యం అవగతమైపోయాక తారలు వెండితెర మీదేకాదు నిజ జీవితంలో కూడా యీవిద్యను రాణింపుకు తెచ్చుకుంటూనే వున్నారు. ఇవి వాణిశ్రీ ఒంపుసొంపులు.

శ్రీ తాతినేని చలపతిరావు

వాని ప్రక్కయింటివాడు చిన్న తోట పెంచుతున్నాడు. ఇద్దరూ ఓనాడు దేవుడి గుడికెళ్ళారు. కుమ్మరివాడు "స్వామీ, నేనావపెట్టుకున్నాను రెండు రోజులు వర్షం రాకుండా దయచూడ" మని దణ్ణం పెట్టుకున్నాడు. ప్రక్క యింటివాడు ప్రదక్షిణ చేసి గుడిలోకిపోయి 'స్వామీ, రెండు రోజుల్లో వర్షంకురవకపోతే నాతోట నాశనమైపోతుంది నాలుగు చినుకులు పడేట్లు నన్ను కరుణించుస్వామీ" అని ప్రాధేయపడ్డాడు.

దేవుడికి పెద్ద చిక్కేవచ్చిపడింది. [అది మీకేవస్తే' మీరు మాత్రం ఏం చేస్తారు చెప్పండి] ఇద్దరూ భక్తులే, ఏం చేస్తాడు, ఒకరికి న్యాయం. మరొకరి కన్యాయం జరగకూడదు....చూశారా ఎంత చిక్కు సమస్యో,

మనమే దేవుళ్ళమైతే-కుమ్మరావంవరకూ వర్షంకురవకుండా - ప్రక్కవాడి తోటకు మాత్రం వర్షం కురిసే ఏర్పాటు చూసే వాళ్లం. అదీ మీరు కాదంటే మరో లక్ష పథకాలు తయారుచేసేవాళ్ళం, ఈ లోగా కుమ్మరివాడి ఆవం తడిసీ. ప్రక్కవాడి తోటకూడా ఎండిపోయేది. పోతేనేం, భవిష్యత్తుకైనా మన పథకాలు పనికి వస్తయ్ కదా, అదేకదా ప్రస్తుతం మన ప్రభుత్వం చేస్తున్నపని, సాధిస్తున్న ప్రగతి,

నిజమే, పరమ భక్తులుగా నటిస్తూ, పల్లవులూ. కీర్తనలూ, వల్లిస్తూ. ప్రజ లందరినీ మభ్యపెట్టే మహా పాపులెందరో ఏదో ఒకసాకుతో. ఆత్మప్రేరణతో. స్వామి వద్ద చెంపలు వాయించుకోడానికి పదే పదే వెడుతూనే ఉంటారు. ఆ మహా పాపుల నిజస్వరూపాలు మనం తెలుసు కుంటే వాళ్లెంత హీన చరిత్రులో తెలు స్తుంది, ముందు ముందు కలుసుకుందాం. అప్పుడు తప్పక తెలుసుకుందాం.

(రెండవ పేజీ తరువాయి)

మైన పాత్రలను పోషించగల నటుడిగా నిరూపించింది తన నిర్మాణ సంస్థకాదు.

నాగేశ్వరరావు తన్ను తానొక బంక మట్టి ముద్దగా భావించుకున్నాడు. దాన్ని తానే మర్దించాడు. మదించాడు. అందులో రాళ్ళూ, రప్పలూ, నలుసులూ, పొలుసులూ ఏరి పారేసుకున్నాడు. తనకొక రూపాన్ని నిర్ణయించుకొని తీర్చిదిద్దుకున్నాడు. ఒక మూర్తిగా తయారయ్యాడు, మనం దాన్ని ఆదర్శమూర్తి అందాం.

కృషీవలుడిగా పుట్టి కృషిలో వున్న ఖుషీని గుర్తించి ఖుషాను ఆస్వాదించిన ఒక మధురమూర్తిగా తయారయ్యాడు. నాగేశ్వరరావు ఈజ్ యీక్వల్ టు కృషి ఈజ్ ఈక్వల్‌టు నాస్తి దుర్భిక్షం.

షరా:—ఈ వ్యాసం మొత్తంలో ప్రభుత్వం యిచ్చిన బిరుదు వాడలేదు. వాడకూడదన్నారు కనుక.

"డు" అన్నాను. నాకు చాలా ఆప్త "డు" కనుక.

హైద్రాబాద్!

అక్కినేని నాగేశ్వరరావు
ఎక్కలేని ఎత్తుల్లేవు
మోయలేని భారాల్లేవు.
కాని,-
తెలుగుసినిమా నావ
నతడు చేర్చదలచే రేవు
నాటికే నేటికీ మూరామదనున్న
హైదరాబాదు
కాని,-
అక్కినేని నాగేశ్వరరావు
ఎక్కలేని ఎత్తుల్లేవు
సాగలేని దూరాల్లేవు
మోయలేని భారాల్లేవు
చేరలేని తీరాల్లేవు....

Edited and Published by K. Kameswara Sarma at No 13, Sivaji St., Madras. 17; and Printed by B. V. Narasimha Rao at Sri Krishna Chitra Printers, 7, Nageswara Rao Rd., Madras-17,